Follow: @ANNTELUGU

16-08-2025

ANN తెలుగు

# మహా పత్రిక


శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 253 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




04


టాప్ న్యూస్



## సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది

- ముఖ్యమంత్రి చంద్రబాబు


02



## ఏ తోవలో వెళ్ళినా ఎదురు దెబ్బలు సహజం

- సుప్రీం తీర్పుపై ఎమ్మెల్సీ కోదండరాం
- దీనిపై సీఎంతో మాట్లాడలేదు

02



## అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్లే..!

- ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు

02

# భారత్ గేమ్ ఛేంజర్‌గా తెలంగాణ

## ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేస్తాం

- రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం
- వివిధ పరీక్షలు నిర్వహించి 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- కాళేశ్వరం నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు
- ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు దేశ విద్యా రంగంలో గేమ్ ఛేంజర్ కావడం ఖాయం
- బెదిరింపులకు లొంగం.. గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీ పడేది లేదు
- 2047 నాటికి ప్రపంచంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలబెట్టాలన్నదే మా విజన్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రసంగించిన రేవంత్ రెడ్డి
- సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.1 కోటి చెక్కును అందజేసిన సీఎం



ప్రపంచ వేదికపై తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మనసుంటే మార్గం ఉంటుందన్న సూక్తిని బలంగా విశ్వసిస్తానని, మాకు సంకల్పం ఉందన్నారు. అందుకు అవసరమైన విజన్ ఉందని, ఆర్థిక భారం ఉన్నప్పటికీ శూన్యం నుంచి ఉన్నత శిఖరానికి రాష్ట్రాన్ని తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల అండతో లక్ష్యం చేరుకునే వరకు విశ్రమించమని గోల్కొండ వేదికగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ రాణిమహల్ లాన్స్‌లో ముఖ్యమంత్రి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాలాపన, సమ్మాన్ గార్డ్స్ కవాతు అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు నుంచి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ సమగ్రాభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికను ఆవిష్కరించారు.

- మహా, హైదరాబాద్

02

వివరాలు 2లో

### ఫ్యూచర్ సిటీ అంటే.. రేవంత్ గుర్తొచ్చేలా నిర్మిస్తా

అపోహలొద్దు.. మీ పెట్టుబడులకు నాదే భరోసా


- పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా చేస్తా
- ఇంగ్లీష్ రాకపోవచ్చు కానీ తెలివి తేటలు ఉన్నాయి
- నాది మధ్యతరగతి మనస్తత్వం.. ప్రజల సంపద కొల్లగొట్టే వ్యక్తిని కాదు
- ప్రభుత్వం పాలసీ, కన్‌స్ట్రక్షన్ రెండూ రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్
- ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్

# అణుబాంబు బెదిరింపులకు భయపడం

## సింధూ జలాలపై ఎప్పటికీ చర్చల ప్రసక్తే లేదు

### ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు నిద్ర పట్టకుండా చేశాం

- భారత్‌ను రక్షించేందుకు సుదర్శన్ చక్ర సిద్ధం చేస్తున్నాం
- మన సామర్థ్యం నిరూపించుకుని ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి
- దేశ యువత కోసం రూ. లక్ష కోట్లతో కొత్త పథకాన్ని తీసుకురాబోతున్నాం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ
- 103 నిమిషాల పాటు ఏకధాటిగా ప్రసంగించి మోదీ సరికొత్త రికార్డు



ఢిల్లీ, మహా: దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. అనంతరం జాతినుద్దేశించి మోదీ ప్రసగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇవాళ సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని, ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయం అని చెప్పారు. దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని గుర్తు చేశారు. ఎర్రకోట నుండి పాకిస్థాన్‌పై విమర్శలు గుప్పించారు. సింధు జలాల గురించి ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. మన సైనికులు శత్రువులను వారి ఊహకు మించి శిక్షించారని ప్రధాని మోదీ అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో మతం పేరుతో దాడి చేసిన ఉగ్రవాదులకు సమాధానం చెప్పామన్నారు. దేశం మొత్తం కోపంతో నిండిపోయిందని, ఈ రకమైన మారణహోమంతో ప్రపంచం మొత్తం షాక్ అయ్యిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో వారికి తగిన బుద్ధి చెప్పామన్నారు.

02

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు కవిత

## ఫ్యామిలీతో కలిసి కేసీఆర్ వద్దకు

కుమారుడిని అమెరికాలో కాలేజీలో చేర్పించేందుకు వెళుతున్న కవిత

తాత ఆశీర్వాదం కోసం ఫామ్ హౌస్‌కు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌ను కలిశారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు.

మిగతా 2లో



# మర్వాడీ గో బ్యాక్ నినాదం

## హిందూ సమాజాన్ని చీల్చే మహా కుట్ర

- కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేస్తున్న డ్రామాలు
- పాతబస్తీని ఐఎస్ఐ అడ్డాగా మార్చిన రోహింగ్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....
- యూసుఫ్ గూడలో రాష్ట్ర అధ్యక్షుడితో కలిసి తిరంగా ర్యాలీని ప్రారంభించిన సంజయ్



**హైదరాబాద్, మహా :** మర్వాడీ గో బ్యాక్ పేరుతో కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నాయకులు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. మర్వాడీలు వ్యాపారం చేసుకుంటే తప్పేముందని ప్రశ్నించారు. “మర్వాడీలు ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. తెలంగాణను దోచుకోలేదు. వ్యాపారాలు చేసుకుంటూ సంపదను సృష్టించారు.

మిగతా 3లో








# నేడు జార్ఖండ్‌కు సీఎం రేవంత్

హైదరాబాద్, మహా: ఇవాళ ఉదయం 11 గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జార్ఖండ్ పర్యటనకు వెళ్లనున్నారు. మాజీ ముఖ్యమంత్రి శిబూ సొరెన్ 11వ రోజు సందర్భంగా సంతాపం తెలపడానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. ఆయన కుటుంబ సభ్యులను కలిసి ముఖ్యమంత్రి పరామర్శించనున్నారు.

# తెలంగాణ మళ్లీ స్వాతంత్ర్యం కోల్పోతోంది

- శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్
- ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పథకం తెచ్చాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

03



# అణుబాంబు బెదిరింపులకు భయపడం



**ఢిల్లీ, మహా:** దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. అనంతరం జాతినుద్దేశించి మోదీ ప్రసగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇవాళ సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని, ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయం అని చెప్పారు. దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని గుర్తు చేశారు. ఎర్రకోట నుండి పాకిస్థాన్‌పై విమర్శలు గుప్పించారు. సింధు జలాల గురించి ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. మన సైనికులు శత్రువులను వారి ఊహకు మించి శిక్షించారని ప్రధాని మోదీ అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో మతం పేరుతో దాడి చేసిన ఉగ్రవాదులకు సమాధానం చెప్పామన్నారు. దేశం మొత్తం కోపంతో నిండిపోయిందని, ఈ రకమైన మారణహోమంతో ప్రపంచం మొత్తం షాక్ అయ్యిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో వారికి తగిన బుద్ధి చెప్పామన్నారు.

**మానవాళి మనుగడకు ఉగ్రవాదులు ప్రమాదకరం..**

ఏప్రిల్ '22వ తేదీ తర్వాత సైన్యానికి స్వేచ్ఛా హస్తం ఇచ్చాం. వారు వ్యూహాన్ని నిర్ణయిస్తారు, లక్ష్యాన్ని నిర్ణయిస్తారు, సమయాన్ని ఎంచుకుంటారు. సైన్యం అనేక దశాబ్దాలుగా ఎప్పుడూ జరగనిది చేసింది. శత్రు భూభాగంలోకి వందల కిలోమీటర్లు చొచ్చుకుపోయి ఉగ్రవాదులను నాశనం చేశాం. ఉగ్రవాద భవనాలను శిథిలాలుగా మార్చాం. లక్ష్యం, సమయం ఎంచుకునే స్వేచ్ఛ త్రివిధ దళాలకే ఇచ్చాం.' అని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన జవాన్లకు ప్రధాని మోదీ సెల్యూట్ చేశారు. మన వీర జవాన్లు శత్రువును ఊహించని రీతిలో దెబ్బకొట్టారన్నారు. పహల్గామ్‌లో ఉగ్రవాదులు మతం అడిగి మరీ చంపారని, భార్య, కన్నబిడ్డల కళ్లెదుటే దారుణంగా కాల్చి చంపారని గుర్తు చేశారు. పహల్గామ్ దాడితో యావత్ దేశం ఆక్రోశంతో రగిలిపోయిందని, ఆ ఆక్రోశానికి సమాధానంగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టామన్నారు. 'ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం. ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు నిద్ర పట్టకుండా చేశాం. ఉగ్రమూకలకు మన సైన్యం బుద్ధి చెప్పింది. ఇకపై బ్లాక్‌మెయిల్ చేసేవారిని ఉపేక్షించేది లేదు. అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడేది లేదు. మానవాళి మనుగడకు ఉగ్రవాదులు ప్రమాదకరం.' అని మోదీ అన్నారు.

**రూ. లక్ష కోట్లతో కొత్త పథకం..**

నీరు, రక్తం కలిసి ప్రవహించవని మరోసారి చెబుతున్నా అని మోదీ అన్నారు. సింధూ నదిలో నీరు భారత రైతుల హక్కు అని, సింధూ ఒప్పందాన్ని అంగీకరించే ప్రసక్తే లేదు అని ప్రధాని తేల్చి చెప్పారు. భారతదేశ నదుల నుండి వచ్చే నీరు శత్రువుల పొలాలకు సాగునీరు ఇస్తోందన్నారు. నా దేశ రైతులు, నా దేశ భూమి నీటి కోసం దాహంతో ఉన్నాయన్నారు. 'గత 7 దశాబ్దాలుగా నా దేశ రైతులకు ఊహించలేని నష్టాన్ని కలిగించిన ఒప్పందం ఇది. నీటిపై భారతదేశానికి హక్కు ఉంది. ఇది భారతదేశ రైతులది. భారతదేశం దశాబ్దాలుగా సింధూ ఒప్పందాన్ని సహించింది, కానీ ఇప్పుడు ఇకపై సహించదు. రైతులు, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ ఒప్పందాన్ని అంగీకరించం. ఈ విషయంపై చర్చ లేవ్.' అని చెప్పారు. దేశ యువత కోసం రూ. లక్ష కోట్లతో కొత్త పథకాన్ని తీసుకురానున్నట్టుగా మోదీ చెప్పారు. ఇందుకోసం ప్రణాళిక రూపొందిస్తున్నట్టుగా చెప్పారు. ప్రధానమంత్రి వికసిత్ రోజ్‌గార్ యోజన కింద అమలు చేయనున్నట్టుగా వెల్లడించారు. ప్రైవేట్ కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరపున నెలకు రూ.15 వేలు ఇవ్వనున్నట్టుగా తెలిపారు. టెక్నాలజీ కోసమే, సాయం కోసమే భారత్ ఎవరినీ అర్థించడం లేదని మోదీ అన్నారు. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్లోకి రానున్నాయన్నారు.

**మోదీ మరో రికార్డు**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. అత్యధిక సమయం స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేసిన ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ఈ రోజు జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం.. 103 నిమిషాల పాటు ఏకధాటిగా ప్రసంగించారు. గతేడాది ఇదే రోజున 98 నిమిషాల పాటు మాట్లాడారు.

# ఫ్యూచర్ సిటీ అంటే రేవంత్ గుర్తొచ్చేలా నిర్మిస్తా..

- **అపోహలొద్దు.. మీ పెట్టుబడులకు నాదే భరోసా**
- **పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా చేస్తా**
- **ఇంగ్లీష్ రాకపోవచ్చు కానీ తెలివి తేటలు ఉన్నాయి**
- **నాది మధ్యతరగతి మనస్తత్వం.. ప్రజల సంపద కొల్లగొట్టే వ్యక్తిని కాదు**
- **ప్రభుత్వం పాలసీ, కన్‌స్ట్రక్షన్ రెండూ రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్**
- **ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్**



**హైదరాబాద్, మహా:** అపోహలు, అనుమానాలతో ముందుకు వెళితే అభివృద్ధి సాధించలేమని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి, పట్టుదల, ఓపిక, సహనం తనకున్నాయని, అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. కొందరు కావాలని సృష్టించే అపోహలు, అనుమానాలకు మరింత ఊతమిస్తే అంతిమంగా వ్యాపారాలకు నష్టం వాటిల్లుతుంది. ప్రజలకు ఉపయోగపడే విధంగా రియల్ ఎస్టేట్ రంగంలో సరైన ప్రణాళికలతో ముందుకొస్తే తప్పకుండా సహకరిస్తాం. దాన్ని ఒక చాలెంజ్‌గా తీసుకుంటాను. పెట్టుబడుల కోసం అమెరికా, జపాన్, కొరియా, దుబాయ్ లాంటి దేశాల్లో రోడ్ షోలు నిర్వహిస్తూ, విదేశీ కంపెనీలను ఆహ్వానిస్తున్నప్పుడు, ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి ఈ నగరం కోసం, ఈ దేశ అభివృద్ధి కోసం పెట్టుబడులతో ముందుకొస్తే మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం.

**ఆ నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి..**

రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందడానికి హైదరాబాద్‌ను, తెలంగాణను ప్రపంచంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దడానికి మీకున్న ఆలోచనలను పంచుకోండి. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధిని ఫణంగా పెట్టి వ్యక్తిగత ప్రయోజనాలకు ఒడిగట్టే ప్రశ్నే లేదు. అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ పాలసీ, మౌలిక సదుపాయాలు.. రెండూ ముఖ్యం. ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు చేస్తుంది. ఆ నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. పైగా ప్రజలకు అందుబాటులో ఉండాలి. అలా ఉన్నప్పుడే పెట్టుబడులు ఆకర్షించి అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్లగలం. మౌలిక సదుపాయాలు కల్పించకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఆరోజు జైపాల్ రెడ్డి మెట్రో రైలు తీసుకురాకపోయి ఉంటే ఈరోజు ఆ సేవలు ఉండేవా. అయితే గడిచిన కొన్నేళ్లుగా మెట్రో విస్తరణ చేపట్టకపోవడం వల్ల నష్టం జరిగింది. మెట్రోను విస్తరించి ఉంటే ఈ ట్రాఫిక్ జామ్ సమస్య కొంతైనా తీరేది. మల్టీ యుటిలిటీ ట్రాన్స్ పోర్టేషన్ ఎప్పుడూ జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో ఉండాలి. అందుకే మెట్రోను నాగోల్ నుంచి ఎల్బీనగర్ - చాంద్రాయణ గుట్ట మీదుగా శంషాబాద్ వరకు ప్రతిపాదించాం. మరోవైపు ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు, కూకట్‌పల్లి నుంచి పటాన్‌చెరు వరకు, హైటెక్ సిటీ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి న్యూ పోలీస్ వరకు విస్తరణ చేపట్టాలని సంకల్పించాం. ఇండస్ట్రియల్ కారిడార్ అనుమతి ఇవ్వమని కోరాం. తొందరలోనే అనుమతులు రాబోతున్నాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాల్సింది ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వమే. గ్రాంట్లు, నిధులు, అనుమతులు ఇవ్వాలంటే ఢిల్లీకే వెళ్లాలి. గత పదేళ్ల కాలంలో కంటోన్మెంట్ భూమి ఇంచు కూడా సాధించలేదు. ఎలివేటెడ్ కారిడార్ల కోసం ఢిల్లీకి వెళ్లి అనుమతులు తెచ్చాం.


**చీటికి మాటికి ఢిల్లీ వెళుతున్నారని..**

కాళేశ్వరం ప్రాజెక్టుపై 1 లక్ష కోట్ల రూపాయల అప్పు చేశారు. అది కూడా 12 సంవత్సరాల కాలంలో తిరిగి చెల్లించేలా 11.50 శాతం వడ్డీకి అప్పు తెచ్చారు. అంత వడ్డీకి అప్పు చేస్తామా. అప్పు చెల్లిస్తూ ఇప్పటికే 3 సంవత్సరాలు అయిపోయింది. ఇప్పటికే ప్రభుత్వం 29 వేల కోట్ల రూపాయలు చెల్లించింది. ఈ విషయంలో ఢిల్లీకి వెళ్లి రుణాలను రీ స్ట్రక్చర్ చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే విజ్ఞప్తి చేశాం. మొదటి దశలో 26 వేల కోట్ల రూపాయల రుణాన్ని 35 సంవత్సరాలకు రీస్ట్రక్చర్ చేయడమే కాకుండా వడ్డీని 7.5 కు తగ్గించాం. ఇదే రకంగా 2 లక్షల కోట్ల రూపాయల రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని అడుగుతున్నాం. అప్పులు నెత్తిమీద ఉంటే ఎవరైనా వ్యాపారంలో రాణించగలరా. మెట్రో విస్తరణ కావాలంటే కేంద్ర ప్రభుత్వ అనుమతులు కావాలి. చీటికి మాటికి ఢిల్లీ వెళుతున్నారని కొందరు రాద్ధాంతం చేస్తున్నారు. ఢిల్లీ వెళ్లకుండా అనుమతులు ఎలా వస్తాయి. పక్క రాష్ట్రాల్లో ఎన్నో విమానాశ్రయాలు ఉండగా, తెలంగాణలో ఒకే ఒక ఎయిర్‌పోర్టు ఉంది. తెలంగాణకు రెండో ఎయిర్‌పోర్టు అవసరం లేదా. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు రెండింటికీ అనుమతులు తెచ్చాం. పెట్టుబడుల గురించి అడిగినప్పుడు కనెక్టివిటీ గురించి అడుగుతున్నారు. ఎయిర్ పోర్ట్ వస్తే పరిశ్రమలు వస్తాయి. పరిశ్రమలొస్తే అభివృద్ధి సాధించగలం. తెలంగాణ కోసం వేస్తున్న ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సింది మీరే. ఇంకా మెరుగ్గా చేయడానికి సలహాలుంటే ఇవ్వండి. హైదరాబాద్‌ను అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దుతా. భవిష్యత్తులో వందేళ్లు, వెయ్యేళ్లు చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేద్దాం' అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ కార్యవర్గం, ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది

## సీఎం చంద్రబాబు

**విజయవాడ, మహా :** 'సూపర్ సిక్స్' హామీలు సూపర్ హిట్ అయ్యాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది అని చంద్రబాబు అన్నారు.



# భారత్ గేమ్ ఛేంజర్‌గా తెలంగాణ

**హైదరాబాద్, మహా:** ప్రపంచ వేదికపై తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మనసుంటే మార్గం ఉంటుందన్న సూక్తిని బలంగా విశ్వసిస్తానని, మాకు సంకల్పం ఉందన్నారు. అందుకు అవసరమైన విజన్ ఉందని, ఆర్థిక భారం ఉన్నప్పటికీ శూన్యం నుంచి ఉన్నత శిఖరానికి రాష్ట్రాన్ని తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల అండతో లక్ష్యం చేరుకునే వరకు విశ్రమించమని గోల్కొండ వేదికగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ రాణిమహల్ లాన్స్‌లో ముఖ్యమంత్రి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాలాపన, సమ్మాన్ గార్డ్స్ కవాతు అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు నుంచి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ సమగ్రాభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికను ఆవిష్కరించారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలన్న లక్ష్య సాధన కోసం పనిచేద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీన వర్గాల వందేళ్ల కలను నిజం చేశాం.

**వ్యవసాయ చరిత్రను తిరగరాసి..**

రాష్ట్ర వ్యాప్తంగా 7,178 కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేశాం. సన్నాలకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల పంపుసెట్లకు 16,691 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఇవన్నీ రైతుల పట్ల, వ్యవసాయం పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగరాసి అన్నదాతల సంక్షేమానికి రూ. 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 22,500 కోట్లను వెచ్చిస్తున్నాం. ఎంతో శ్రమకోర్చి శాస్త్రీయమైన, ఎంతో లోతైన కసరత్తు చేసి సామాజిక తెలంగాణ సాధన కోసం స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభ ద్వారా ఆమోదించాం. ఆ బిల్లులను కేంద్ర ప్రభుత్వం సత్వరం ఆమోదించాలని కోరుతున్నాం. అలాగే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మా చిత్తశుద్ధిని నిరూపించుకున్నాం. సామాజిక తెలంగాణకు పునాది వేసిన రోజు ఫిబ్రవరి 4 వ తేదీని తెలంగాణ సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని నిర్ణయించాం. రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం కోటి మంది కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అత్యంత పారదర్శకతతో, వివాదరహితంగా వివిధ పరీక్షలు నిర్వహించి 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. ప్రైవేటు రంగంలో లక్షలాది ఉద్యోగ అవకాశాలను కల్పించాం. యువత మాదక ద్రవ్యాల భారిన పడి జీవితాలను నాశనం చేసుకోకుండా వాటిని కఠినంగా అణిచి వేస్తున్నాం. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే ప్రణాళికలతో ప్రాజెక్టులకు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నాం. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర వాటాల సాధనలో రాజీ పడబోం. హైదరాబాద్‌లో హైడ్రాను ఏర్పాటు చేసిన తర్వాత 13 పార్కులను, 20 చెరువులను ఆక్రమణల నుంచి రక్షించింది. 30 వేల కోట్ల విలువ కలిగిన ప్రభుత్వ భూములను కాపాడగలిగింది. తెలంగాణ బలం హైదరాబాద్. ఆ బలాన్ని మరింత బ్రాండింగ్ చేయడానికి పలు అంతర్జాతీయ ఈవెంట్లను నిర్వహించాం. మిస్ వరల్డ్, వరల్డ్ గ్లోబల్ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ సదస్సు, గ్లోబల్ రైస్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు వంటివి నిర్వహించాం. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా మార్చుకుంటున్నాం.

**ఈ ఏడాదిలో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్..**

శాంతి భద్రతలు రాష్ట్ర ప్రగతికి కీలక పాత్ర పోషిస్తాయి. తెలంగాణ అనేక అంతర్జాతీయ సదస్సులకు వేదికగా నిలిచి అత్యంత ప్రశాంత నగరంగా గుర్తింపు పొందుతుందంటే అందుకు మన పోలీసు వ్యవస్థ కారణం. వారికి అభినందనలు. తెలంగాణ పోలీసులకు దేశంలోనే ది బెస్ట్ అనే పేరుంది. అన్ని వేదికల నుంచి తెలంగాణ విజన్‌ను ప్రపంచానికి పరిచయం చేశాం. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను ఈ ఏడాది డిసెంబర్ లో ఆవిష్కరించబోతున్నాం. దేశ స్వాతంత్ర్యం సిద్ధించి శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలబెట్టాలన్న విజన్‌తో నిరంతరం శ్రమిస్తున్నాం. భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్నదే మా సంకల్పం. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు నుంచి తెలంగాణ గ్రామీణ వ్యవసాయ వికాసం వరకు విజన్‌లో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించాం. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టు, మెట్రో విస్తరణ, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డును కలిపే రేడియల్ రోడ్లు, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు వంటి లక్ష్యాలతో తెలంగాణ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చే ప్రణాళికే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్. తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలు పోషించే పాత్ర అద్వితీయంగా ఉంటుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు దేశ విద్యా రంగంలో గేమ్ ఛేంజర్లు కావడం ఖాయం. శూన్యం నుంచి దేశ ప్రయాణం మొదలైంది. ఉన్నత శిఖరాలే లక్ష్యంగా మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈరోజు మనం చూస్తున్న ఆధునిక భారతం వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ, ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ విజయ ప్రస్థానంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మనం రుణపడి ఉండాలి. వారందించిన విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం మనందరి కర్తవ్యం. ఆ బాధ్యతను నిర్వర్తించడంలో, ఆ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది" అని ముఖ్యమంత్రి గారు వివరించారు. వేడుకలో తెలంగాణ సీఎస్ కె. రామకృష్ణా రావు , తెలంగాణ డీజీపీతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు ఈ సందర్భంగా 1 కోటి రూపాయల ప్రోత్సహక చెక్కును ముఖ్యమంత్రి అందించారు.

## అందరినీ కలుపుకుని అద్భుతాలు..

**ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. అభివృద్ధి, సంక్షేమం అన్న ద్విముఖ విధానంతో ప్రభుత్వం పాలన సాగిస్తోంది. అందరినీ కలుపుకుని అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని ప్రజా ప్రభుత్వం ఎంచుకుంది. పరిపాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ 20 నెలల కాలంలో తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా నిలబెట్టాం. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి 8,21,651 కోట్ల అప్పులు, బకాయిలు ఉండగా, అందులో 6,71,757 కోట్ల అప్పు.. ఉద్యోగులు, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40,154 కోట్లు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, సింగరేణి, విద్యుత్, ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు 1,09,740 కోట్లు ఉండగా, వాటిపై అసలు రూపేణా 1,32,498 కోట్లు, వడ్డీ రూపేణా 88,178 కోట్లు మొత్తం కలిపి 2,20,676 కోట్ల రూపాయల డెట్ సర్వీసింగ్ చేసాం. పేద ప్రజల ఆహార భద్రతకు భరోసాగా ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని ప్రారంభించాం. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేపట్టాం. నిరుపేదల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే పథకంతో పేదల కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం శాశ్వతంగా గుర్తుంటుంది. అలాగే ఈ ఏడాది జూలై నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. వరంగల్ వేదికగా 2022 మే 6 న ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర సృష్టించాం. రైతుల విషయంలో ప్రభుత్వం రాజీ పడదు. రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12 వేల చొప్పున జూన్ 16 న కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల పెట్టుబడి సాయం అందించాం. దేశంలోనే అత్యధిక పంట పండించే దిశగా తెలంగాణ రైతాంగాన్ని ప్రోత్సహించాం.**

# అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్లే..!

## ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్ల వస్తున్నాయని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మనం టెస్ట్ చేసుకుంటే తప్ప బయట పడే ప్రసక్తి లేదు కాబట్టి మనం తప్పకుండా ఈ క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్ చేసుకోవాలని సూచించారు. శుక్రవారం ఉప్పల్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ నిర్వహించిన క్యాన్సర్ పై అవగాహన, ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. నేను హెల్త్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు కరోనా టైమ్ కాబట్టి సంపూర్ణంగా పని చేసే అవకాశం లేకపోయిందని తెలిపారు. ఎంఎన్‌జే, నిమ్స్ హాస్పిటల్స్‌లో లేటెస్ట్ పరికరాలను తీసుకొచ్చి పెట్టామని, సీఎస్ఆర్ ఫండ్ కింద రూ. 40 కోట్లతో కొత్త హాస్పిటల్ కట్టించామని గుర్తుకుచేశారు.

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు కవిత

## ఫ్యామిలీతో కలిసి కేసీఆర్ వద్దకు

### కుమారుడిని అమెరికాలో కాలేజీలో చేర్పించేందుకు వెళుతున్న కవిత


### తాత ఆశీర్వాదం కోసం ఫామ్ హౌస్‌కు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీలో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

**కీలక నేతలతో కేసీఆర్ కీలక సమావేశం?**

మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీఆర్, హరీష్‌రావులతోపాటు పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి వెళ్లారు. మరికొద్ది



రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు సమాచారం. అయితే కవితతో కేసీఆర్, కేటీఆర్‌లు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# తెలంగాణ మళ్లీ స్వాతంత్ర్యం కోల్పోతోంది

- శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్
- ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పథకం తెచ్చాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** 79 ఏండ్ల స్వతంత్ర భారతంలో కేసీఆర్‌లా పాలించిన నాయకుడు ఒక్కరు కూడా లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, టీడీపీ పాలనలో పడావుబడ్డ తెలంగాణను పదేండ్లలోనే అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా కేసీఆర్ మార్చారని చెప్పారు. తెలంగాణ పేరు ఎత్తడమే పాపమైన రోజుల్లో పార్టీ పెట్టడం దుస్సాహసమే అని అన్నారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారన్న రేవంత్ అండ్ కోకు చెంప దెబ్బ లాంటి సమాధానం కేంద్రం ఇచ్చింది అని అన్నారు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పును కేవలం 20 నెలల్లోనే రేవంత్ రెడ్డి చేసిండు అని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించే సన్నాసులకు 25 ఏండ్ల క్రితం ఈ గడ్డపై ఉన్న నిర్బంధ పరిస్థితులు ఏ మాత్రం తెలియవని చెప్పారు. తెలంగాణకు బద్ధ వ్యతిరేకి అయిన చంద్రబాబు కేంద్రంలో చక్రం తిప్పుకుంటే రాజకీయ పార్టీ పెట్టాలని ఆలోచించడమే దుస్సాహస అని అన్నారు.' శూన్యం నుంచి సునామీని సృష్టించినట్టుగా తెలంగాణ రానే రాదన్న అనుమానాలను పటాపంచలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కారణ జన్ముడు కేసీఆర్. తల్లికి జన్మనిచ్చిన తనయుడు అని కేసీఆర్ ను ప్రజాకవి గోరటి వెంకన్న ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ పుస్తకావిష్కరణ జరగడం సముచితం, తెలంగాణ సమాజానికి, ముఖ్యంగా కేసీఆర్‌కి ఇది గొప్ప కానుక. కేసీఆర్ అప్పులు చేశారని రాహుల్ గాంధీ నుంచి రేవంత్ రెడ్డి వరకు చేస్తున్న తప్పుడు ప్రచారానికి చెంపదెబ్బ లాంటి సమాధానాన్ని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. పదేండ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం కేవలం రూ. 2 లక్షల 80 వేల కోట్లు మాత్రమే అని సాక్షాత్తు మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే ప్రకటించింది. ప్రభుత్వాన్ని నడపడం చేతకాక, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, అప్పుల పేరుతో కేసీఆర్‌ను కాంగ్రెస్ బద్నాం చేస్తుంది. కేంద్రం చెప్పిన ఆ లెక్కలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి, తెలంగాణ ఖ్యాతిని హిమాలయాల ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అన్న కేటీఆర్, వ్యవసాయంలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణను నంబర్ వన్ స్థానానికి తీసుకొచ్చారని తెలిపారు. భారతదేశంలో మొదటిసారి ఇంటింటికి నల్లా నీళ్లు ఇచ్చి ఆడబిడ్డల కష్టాన్ని తీర్చడంతో పాటు నల్గొండలో ఫ్లోరోసిస్ మహమ్మారిని శాశ్వతంగా తుడిచిపెట్టిన నాయకుడు కేసీఆర్. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన ఏ ఒక్క ముఖ్యమంత్రికి రాలేదు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు పథకం పెట్టి రూ. 73 వేల కోట్లను 70 లక్షల మంది రైతులకు అందించిన ఒకే ఒక్క నాయకుడు స్వతంత్ర్య భారత చరిత్రలో కేసీఆర్ ఒక్కరే. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ఎదుర్కొని అత్యద్భుతంగా పనిచేసిన నాయకుడిని బద్నాం చేస్తున్న కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలను తిప్పికొట్టాలి. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్ తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆరోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు.మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి.కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటి?పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది' అని అన్నారు.

# మర్వాడీ గో బ్యాక్ నినాదం

## హిందూ సమాజాన్ని చీల్చే మహా కుట్ర

కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేస్తున్న డ్రామాలు
పాతబస్తీని ఐఎస్ఐ అడ్డాగా మార్చిన రోహింగ్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు?
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....
యూసుఫ్ గూడలో రాష్ట్ర అధ్యక్షుడితో కలిసి తిరంగా ర్యాలీని ప్రారంభించిన సంజయ్

జీడీపిని పెంపులో వారి పాత్ర చాలా ఉంది. హిందూ సనాతన ధర్మం కోసం పాటుపడుతున్నారు. అట్లాంటి మర్వాడీలు తెలంగాణ నుండి ఎందుకు వెళ్లిపోవాలి?''అని ప్రశ్నించారు. మర్వాడీ గో బ్యాక్ పేరుతో హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలు మొదలయ్యాయన్నారు. హిందూ కుల వృత్తులను దెబ్బతీసేలా మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులను ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... బీజేపీ పక్షాన ఒక వర్గం నిర్వహించే మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులకు వ్యతిరేకంగా హిందూ కుల వృత్తులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. దీంతోపాటు రోహింగ్యాల గో బ్యాక్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని యూసుఫ్ గూడలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా ర్యాలీ'' కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వృత్తులను కాపాడాలని



మేం ఉద్యమం చేస్తామన్నారు.

కొంతమంది కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి ఆడుతున్న నాటకాలివి అని సంజయ్ మండిపడ్డారు. మార్వాడీలు హిందూ సనాతన ధర్మాన్ని కొనసాగిస్తున్నారని, వారు ఏనాడూ తెలంగాణ సంపదను దోచుకోలేదు, ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదన్నారు. వాళ్లు వ్యాపారాలు చేస్తూ తెలంగాణ జీడీపీని పెంపులో కీలక పాత్ర పోషించారని, ఈ దేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసించే హక్కుందన్నారు. తెలంగాణలో ఇతర రాష్ట్రాలవాళ్లు చాలా మంది ఉన్నారని, వారందరూ తెలంగాణలో ఉండకూడదని అంటున్నారా చెప్పాలన్నారు. ఇతర దేశాల నుండి వచ్చిన రోహింగ్యాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీసారు. హైదరాబాద్ లో ఎంతో మంది రోహింగ్యాలు పాతబస్తీని అడ్డాగా మార్చి ఐఎస్ఐ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయని, రోహింగ్యాలవల్ల ఎప్పటికైనా తెలంగాణకు ప్రమాదముందని నివేదికలు వస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని అడిగారు.

**ఓట్ల తొలగింపుతో బీజేపీకేం సంబంధం**

ఓట్లను తొలగించేది, చేర్పించేది ఎన్నికల సంఘం పని అని, ఓట్లకు బీజేపీకి సంబంధం ఏముందన్నారు. ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధ సంస్థ, నిజంగా ఓట్ల చోరీ మా చేతుల్లో ఉంటే మాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? అన్నీ సీట్లలో గెలిచేవాళ్లం కదా? తెలంగాణ, కర్నాటకలో బీజేపీయే అధికారంలోకి వచ్చేది కదా? అని అన్నారు. తెలంగాణలో ఓట్ల చోరీ చేసే కాంగ్రెస్ గెలిచిందా? ఓట్ల చోరీ చేసే కర్నాటకలో గెలిచిందా? ఓట్ల చోరీ చేసే ఇండీ కూటమి 230 ఎంపీ సీట్లను గెలుచుకుందా? మీరు గెలిస్తే ప్రజాస్వామ్యం.. ఓడిపోతే ఓట్ల చోరీ జరిగినట్లా? వాళ్లు చేస్తే సంసారం... మేం చేస్తే వ్యభిచారమా? ఇదేం పద్ధతి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతబస్తీలో అడ్డగోలుగా దొంగ ఓట్లున్నాయని అనేక ఆందోళనలు చేస్తున్నారు. ఒక్క ఇంటిలో 300 ఓట్లున్నాయి? వాటిని తీసేయాలా? వద్దా? కాంగ్రెస్ సమాధానం చెప్పాలన్నారు. వాటిని తొలగించాలని ఈసీకి ఎందుకు చెప్పడం లేదన్నారు. 60 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని దోచుకుంది, 11 ఏళ్లపాటు బీజేపీ అధికారంలో ఉంటే కాంగ్రెస్ ఓర్వలేకపోతోంది, ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తోందని నిప్పులు చెరిగారు. రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు కాబట్టే ఆ పార్టీ బతుకు కుక్కలు చింపిన విస్తరిలా మారిందన్నారు.

# ఏ తోవలో వెళ్ళినా ఎదురు దెబ్బలు సహజం

## సుప్రీం తీర్పుపై ఎమ్మెల్సీ కోదండరాం.. దీనిపై సీఎంతో మాట్లాడలేదు



**హైదరాబాద్, మహా:** తన ఎంపిక చెల్లదంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై తెలంగాణ జనసమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరాం స్పందించారు. సుప్రీం కోర్టు ఇచ్చింది మధ్యంతర ఉత్తర్వులు మాత్రమే అని ఆయన అన్నారు. ఇంకా ఫైనల్ జడ్జిమెంట్ రాలేదన్న ఆయన దీనిపై మాట్లాడటం సరికాదన్నారు. ఈ విషయంలో అసలు పాత్రధారి ప్రభుత్వమే అని, ఏదైనా మాట్లాడాల్సి వస్తే ప్రభుత్వమే మాట్లాడాలన్నారు. దీనిపై ఇంకా సీఎం తో మాట్లాడలేదని కోందండరాం అన్నారు. ప్రభుత్వానికి న్యాయసలహాదారులు ఉంటారన్న ఆయన వారు అన్ని తెలుసుకుంటారన్నారు. ఏదైనా అవసరం అయితే ప్రభుత్వంతో మాట్లాడతానని, కోర్టు గత తీర్పులపై అవగాహన ఉంటే ఇంతవరకు వచ్చేది కాదన్నారు.తుది తీర్పు అనంతరం వివరంగా మాట్లాడతానని స్పష్టం చేశారు. గవర్నర్ కోటలో కాకుండా ఇతర కోటలో ఎమ్మెల్సీ ఇచ్చి ఉంటే బాగుండేదని మనకు సానుకూలంగా ఉండే వారు అంటూ ఉంటారు. కానీ ఏ తోవలో వెళ్ళినా ఎదురు దెబ్బలు సహజం అని వేదాంత దోరణిలో మాట్లాడారు. ప్రజా జీవితంలో ఇవన్నీ సహజం అన్న కోదండరాం..కృంగిపోవాల్సిన అవసరం లేదన్నారు. నిన్నటిలానే రేపు ఉంటానన్నారు. ప్రజా జీవితంలో రాళ్ళు ఉంటాయి పూలు ఉంటాయి. వచ్చిన వాటిని స్వీకరించి ముందుకి వెళ్ళాలి. ఈ విషయంలో గవర్నర్ ఏం చేస్తారు అని కోదండరాం ప్రశ్నించారు.

# ఫామ్‌హౌస్‌లో లిక్కర్, డ్రగ్స్ పార్టీ

## పోలీసుల అదుపులో 51 మంది ఆఫ్రికన్లు

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ నగర శివారులోని ఓ ఫామ్‌హౌస్‌లో గుట్టుచప్పుడు కాకుండా లిక్కర్, డ్రగ్స్ పార్టీ జరుగుతుండగా పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. వివరాల్లోకి వెళితే.. బాకారం గ్రామ పరిధిలోని ఎస్ కెఎం ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్, లిక్కర్ పార్టీ జరుగుతోందని ఎక్సైజ్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో వారు నార్కోటిక్ బ్యూరో అధికారులతో కలిసి హుటాహుటిన ఫామ్‌హౌస్‌పై రెయిడ్ చేశారు. ఈ మేరకు పార్టీలో పాల్గొన్న మొత్తం 51 మంది ఆఫ్రికన్లను అదపులోకి తీసుకున్నారు. అయితే, అందరికీ డగ్స్ పరీక్షలు నిర్వహించగా.. అందులో ముగ్గురికి పాజిటివ్ వచ్చింది. అనంతరం స్పాట్‌కు ఇమ్మిగ్రేషన్ అధికారులు కూడా చేరుకుని వారి వీసాలను పరిశీలిస్తున్నారు. విదేశీయులంతా పార్టీకి పర్మిషన్ తీసుకున్నారా.. లేదా అని ఆరా తీస్తున్నారు. అసలు పార్టీలోకి విదేశీ మద్యం, డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయనే విషయంపై ఎక్సైజ్ పోలీసులు ఫోకస్ పెట్టారు. దాదాపు 100 మంది పోలీసు బందోబస్తుతో బాకారం ఎస్ కెఎం ఫామ్‌హౌస్‌లో సోదాలు కొనసాగుతున్నాయి.

# స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత్ర లేదు

- రాహుల్ గాంధీది కాశ్మీర్ బ్రాహ్మణ ఫ్యామిలీ
- బీజేపీ నాయకులు సోనియా, రాహుల్ గాంధీ కాలి గోటికి కూడా సరిపోరు
- బీజేపీ నేతలపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్
- కాంగ్రెస్ పార్టీలోనూ బీజేపీ కోవర్టులు ఉన్నారని వ్యాఖ్య



**హైదరాబాద్, మహా:** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం కశ్మీరీ బ్రాహ్మణ కుటుంబమని తెలిపారు. బీజేపీ నేతలు సోనియా, రాహుల్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. గాంధీ కుటుంబంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. త్యాగాల చరిత్ర లేని బీజేపీ త్యాగాల కుటుంబంపై నిందలు వేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. మోదీ, అమిత్ షా కుటుంబాల పెద్దలను అడిగితే గాంధీ కుటుంబం గొప్పతనం తెలుస్తుందని ఆయన అన్నారు. ధర్మం గురించి ఆలోచించే బీజేపీ నేతలకు వారసత్వం ఎలా ఉంటుందో తెలియదా అని నిలదీశారు. భర్త ఏ కులం అయితే భార్యది అదే కులం అవుతుందనే తెలివి లేదా అని చురక అంటించారు. సోనియా గాంధీ ఈ దేశానికి చెందిన మహిళే అని, ప్రజలు కూడా అంగీకరించారని చెప్పారు.

**దొంగ ఓట్ల కారణంగానే బీజేపీ..**

రాజీవ్ గాంధీ చనిపోయాక సోనియా గాంధీ అజ్ఞాత జీవితం గడిపారని, ప్రజలు కోరితే ఆమె రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. మనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతేనే కొట్లాడుతామని, అలాంటిది సోనియా, రాహుల్ గాంధీలు ప్రధాని పదవిని వదిలేశారని వెల్లడించారు. బీజేపీ నాయకులు ఇలాంటి త్యాగం చేయగలరా అని ప్రశ్నించారు. నిన్న మొన్న పుట్టిన వారు కూడా గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. బీజేపీ నాయకులు సోనియా, రాహుల్ గాంధీ కాలి గోటికి కూడా సరిపోరని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాజ్‌పేయి, అద్వానీ హయాంలో నడిచినట్లుగా ఇప్పుడు బీజేపీ అలాంటి విలువలతో కొనసాగడం లేదని విమర్శించారు. దొంగ ఓట్ల కారణంగానే బీజేపీ మూడు సార్లు అధికారంలోకి వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. ఓట్ల చోరీ గురించి రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే బీజేపీ నేతలకు తప్పు చేశామనే భయం మొదలైందని అన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో కూడా బీజేపీ కోవర్టులు..**

ప్రతి పార్టీలోనూ ఒకరు, ఇద్దరు కోవర్టులు ఉంటారన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కూడా బీజేపీ కోవర్టులు ఉన్నారన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్యాకేజీ ఇస్తామంటే స్క్రిప్ట్ చదువుతూ ఉంటారని ఆరోపించారు. రాజకీయాల్లో కోవర్ట్ వ్యూహం ఎప్పటి నుంచో ఉందన్నారు జగ్గారెడ్డి. మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశించే జగ్గారెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

ఉద్యోగావకాశం
పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న
మహా పత్రికకు
(RNI NO: APTEL/2003/09316)
ఏపీ, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
WWW.EPAPER.MAHAADAILY.COM
ఆసక్తి గల వారు సంప్రదించండి
MAHAAPATRIKA@GMAIL.COM,
99891 89875, 95501 59679, 90001 41919

మీరు జర్నలిస్ట్ అవ్వాలనుకుంటున్నారా?
జర్నలిజంలో రాణించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను అరికట్టాలనుకుంటున్నారా? అయితే మీకిదే సువర్ణావకాశం
ANN SCHOOL OF JOURNALISMలో
జాయిన్ అయ్యి నిజమైన జర్నలిస్టులుగా గుర్తింపు తెచ్చుకోండి.
గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులకు
ఇదే మా ఆహ్వానం
పరిమితమైన సీట్లు, సీనియర్ పాత్రికేయులతో విద్యాబోధన
మీరున్న చోటు నుండే ఆన్‌లైన్‌లో జర్నలిజం క్లాసులు
8 వారాలు, 16 ఆన్‌లైన్ క్లాసులు
కోర్సు పూర్తైన విద్యార్థులకు జర్నలిజం సర్టిఫికెట్ ఇవ్వబడును
మెరిట్ స్టూడెంట్స్‌కు ఇంటర్న్‌షిప్ అవకాశం.. రికమెండేషన్ లెటర్

LIMITED TIME HURRY UP! LIMITED TIME
త్వరపడండి...
FOR ADMISSIONS CONTACT:
+91 99891 89875
SCAN ME
APPLY ON OUR OFFICIAL WEBSITE:
WWW.ANNSCHOOLOFJOURNALISM.COM

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM
కల్చరల్ | CULTURAL
శనివారం, హైదరాబాద్ | 16-08-2025
తెలుగు

# జయ కృష్ణ ముకుంద మురారే



## కృష్ణాష్టమి పండుగ ప్రస్తావన :

శ్రీకృష్ణుడి జన్మదినం శ్రీ కృష్ణాష్టమి లేదా గోకులాష్టమి అని పిలుస్తారు హిందువులు ఈ పండుగను ప్రతిష్టాత్మకంగా జరుపుకోవడం సంప్రదాయం గా ఆచరించడం ఆనవాయితీ. భారత దేశంలోనూ, విదేశాల్లో నివసించే హిందువులు భక్తితో శ్రీకృష్ణుని జన్మదినంను ప్రేమ,విశ్వాసం,ఐక్యతలకు ప్రతీక గా కుటుంబంలో అందరు కలిసి మెలిసి భక్తితో కొలుస్తూ, అంగ రంగ వైభవంగా జరుపుకుంటారు.

చేతవెన్న ముద్ద చెంగల్వపూదండ
బంగారు మొలతాడు పట్టుదట్టి
సందె తావీదులు సరిమువ్వ గజ్జెలు
చిన్ని కృష్ణ నిన్ను చేరికొలుతు

శ్రీకృష్ణుడు విష్ణువు యొక్క ఎనిమిదవ అవతారం శాంతి, శ్రేయస్సు విషయంలో విశ్వంలో అసమతుల్యత ఏర్పడినప్పడల్లా, రాక్షసుల చేతుల నుండి మానవాళిని రక్షించడానికి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకు ద్వాపరయుగంలో శ్రీ మహ విష్ణువు శ్రీకృష్ణునిగా అవతరించిన విధంగా పురాణాలూ చెబుతున్నాయి. మహాభారత కథకు శ్రీకృష్ణుని జీవితంతో చాలా సంబంధం ఉంది. ధర్మయుద్ధం లేదా ఇద్దరు పాండవులు మరియు కౌరవుల మధ్య జరిగిన ధర్మయుద్ధం సమయంలో, శ్రీకృష్ణుడు అర్జునుని రథసారథిగా వ్యవహరించాడు. అర్జునుడు తన సోదరులు బంధువులను చంపడంలో భావోద్వేగ సంక్షోభంలో ఉన్నందున, ధర్మం (ధర్మమార్గం), కర్మ (కర్మలు), ఆస్తిక భక్తి, యోగ ఆదర్శాలు, మోక్షం, జ్ఞానం మొదలైన వాటిపై ఆయన అర్జునుడికి. భోధించిన గీతోపదేశం ఈ పుస్తకంలో ప్రస్తావించబడిన శ్లోకాలను తరచుగా జీవిత మార్గదర్శి లేదా ఆధ్యాత్మిక నిఘంటువు అని పిలుస్తారు.

**శ్లోకం:**
భగవద్గీత 4-7
" యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత |
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ || "

**తాత్పర్యం :**
" ఓ భరత వంశీయుడా, అర్జునా, ధర్మం నశించి, అధర్మం పెచ్చు మీరినప్పడల్లా నన్ను నేనే సృష్టించుకుంటూ ఉంటాను. "

## శ్రీకృష్ణ జన్మ వృతాంతం

దేవకీ వసుదేవులకు ఎనిమిదో బిడ్డ బహుళ పక్షం అష్టమి రోజున ఉరుములతో వర్షం పడుతున్నప్పుడు జన్మిస్తుంది. ఆ బిడ్డే శ్రీకృష్ణుడిగా యశోధ వద్ద పెరుగుతాడు.శ్రీకృష్ణుడి జననం, ఆయన జీవితం అంతా ఓ అద్భుతం. యుగ యుగాలుగా ఆయన తత్వం, ఆయన జీవితం మానవజాతిని విశేషంగా ప్రభావితం చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని మధురలో కృష్ణుడి జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పురాణాల ప్రకారం మధురలో ఉగ్రసేనుడు ఒక ప్రముఖ యాదవ రాజు. ఉగ్రసేన మహారాజు వృద్ధుడు కావడం వలన అత్యాశపరుడైన అతని కొడుకు కంసుడు తన తండ్రిని కారాగారంలో పెట్టి అధికారాన్ని చేజిక్కించుకుంటాడు. మరోవైపు కంసుడి చెల్లెలు దేవకి మరొక యాదవ రాజైన వసుదేవుడిని వివాహం చేసుకుంటుంది. పెళ్లైన తరువాత కొత్త దంపతులను కంసుడు తన రథంలో తీసుకువెళ్తునప్పుడు ఆకాశవాణి భవిష్యత్తు పలుకుతుంది. "ఓ కంసా! నీ చెల్లెలి పెళ్లి తరువాత నువ్వు ఎంతో ఆనందంగా ఆమెను తీసుకువెళ్తున్నావు. నీ చెల్లెలికి పుట్టే ఎనిమిదవ శిశువు నిన్ను వధిస్తాడు. ఇదే నీ అంతం" అని చెబుతుంది. కంసుడు ఒక్కసారిగా ఉగ్రుడవుతాడు. "ఓహో, ఆమె ఎనిమిదో బిడ్డ వచ్చి నన్ను చంపుతుందా? నేను ఆమెను ఇప్పుడే చంపేస్తాను. ఆమె తన ఎనిమిదో బిడ్డకు ఎలా జన్మనిస్తుందో నేనూ చూస్తాను" అని హూంకరిస్తాడు . అక్కడే కత్తి తీసి తన చెల్లెలి తల నరకబోతాడు. పెళ్లి కొడుకైన వసుదేవుడు కంసుడిని అర్థిస్తాడు. "దయచేసి ఆమె ప్రాణం తీయకు. ఆమె ఎనిమిదో సంతానమే కదా నిన్ను చంపేది. నేను మాకు పుట్టిన పిల్లలనందరినీ నీకు ఇస్తాను. నువ్వు వాళ్లిని చంపవచ్చు. కానీ దయచేసి నా భార్యను వదిలిపెట్టు" అని కంసుడితో వసుదేవుడు ఒక ఒప్పందం కుదుర్చుకుంటాడు. కానీ కంసుడు తన ప్రాణం మీద ఉన్న తీపితో చెల్లెలిని, బావను గృహనిర్బంధంలో ఉంచి ఎప్పుడూ కాపలా ఉండేటట్లు ఏర్పాటు చేస్తాడు.మొదటి బిడ్డ పుట్టగానే కాపలావాళ్ళు కంసుడికి ఈ వార్తను చేరవేస్తారు. ఆయన రాగానే దేవకీ వసుదేవులు "ఎనిమిదవ సంతానమే కదా నిన్ను చంపేది, ఈ బిడ్డను ప్రాణాలతో వదిలేయమని" ఏడ్చి ప్రాధేయపడతారు. కంసుడు వారి వేదనను పట్టించుకోకుండా బిడ్డను తీసుకుని కాళ్ళు పట్టుకుని ఒక రాయికేసి బాదుతాడు. ప్రతీ సారీ ఒక శిశువు జన్మించటం, ఆ తల్లిదండ్రులు కంసుడిని ఎన్నో విధాలుగా ప్రాధేయపడినా, ఆయన ఎవరినీ ప్రాణాలతో వదిలేయకపోవటం. అది ఇలా జరుగుతూనే వస్తుంది.ఎనిమిదో బిడ్డ బహుళ పక్షం అష్టమి రోజున ఉరుములతో వర్షం పడుతున్నప్పుడు జన్మిస్తుంది. అప్పుడు ఒక అద్భుతం జరుగుతుంది. కారాగారం తలుపులు వాటంతట అవే తెరుచుకుంటాయి. కాపలావాళ్లు అందరూ నిద్రలోకి జారిపోతారు. వసుదేవుడి సంకెళ్లు తెగిపోతాయి. వసుదేవుడు ఇదంతా దైవలీలగా భావిస్తాడు. వెంటనే ఆయన బిడ్డను ఎత్తుకుని, ఏదో మార్గనిర్దేశం జరిగినట్లు యమునా నదివైపుకు నడుస్తాడు. ఆ ప్రదేశమంతా వరదతో మునిగి ఉన్నా ఆశ్చర్యకరంగా ఆయన నదిని దాటే మార్గం తెరుచుకునే ఉంటుంది. వసుదేవుడు నదిని దాటి నంద, యశోదల ఇంటికి వెళ్తాడు. యశోద అప్పుడే ఒక ఆడపిల్లకు జన్మనిస్తుంది. అది ఎంతో కష్టమైన ప్రసవం కావటం వల్ల ఆమె స్పృహలో ఉండదు. వసుదేవుడు ఈ ఆడపిల్ల స్థానంలో కృష్ణుడిని ఉంచి, ఆ ఆడపిల్లను తీసుకుని తిరిగి కారాగారానికి వచ్చేస్తాడు. అప్పుడు ఆ ఆడపిల్ల ఏడుస్తుంది. కాపలావాళ్లు వెళ్లి కంసుడికి వార్త చేరవేస్తారు. కంసుడు అనుమానంతో కాపలావాళ్లను ప్రశ్నించగా వారు భయపడి తామంతా చూశామని ఆడపిల్లే పుట్టిందని చెబుతారు.

"ఇది కేవలం ఒక ఆడపిల్ల. ఒక ఆడపిల్ల నిన్ను చంపలేదు. అదే ఒక మగపిల్లాడు అయ్యుంటే అతను నిన్ను చంప గలిగేవాడేమో. కాని ఇది ఒక ఆడపిల్ల. ఈ పాపను వదిలిపెట్టు" అని కంసుడిని దేవకీ వసుదేవులు అర్థిస్తారు. కానీ కంసుడు కనికరించడు. ఆ బిడ్డ కాళ్లను పైకెత్తి నేలకేసి కొట్టబోతాడు. అప్పుడు ఆ బిడ్డ కంసుడి చేతి నుంచి జారిపోయి ఎగిరి బయటకు వెళ్లి "నిన్ను చంపేవాడు మరెక్కడో ఉన్నాడు" అని చెప్పి మాయమవుతుంది. శ్రీ మహావిష్ణువు శ్రీకృష్ణునిగా జన్మించి ఆ విధంగా హిందువులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు దేశ వ్యాప్తంగాను, విదేశాల్లో వున్నప్పటికీ అంబరాన్ని అంటే సంబరాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటారు. ద్వాపరయుగంలో శ్రీకృష్ణ జన్మ శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారం గా, అభివర్ణిస్తారు.

శ్రీకృష్ణుడి జన్మదినంని కృష్ణ జన్మాష్టమి కృష్ణాష్టమి లేదా గోకులాష్టమి అని పిలుస్తారు. గోకులం చేరిన కృష్ణుడు, రాజు కొడుకే అయినా ఒక సాధారణమైన గోవుల కాపరిలాగానే పెరిగాడు. శ్రీమహావిష్ణువు ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణుడు జన్మించిన అష్టమినే కృష్ణాష్టమిగా నేడు జరుపుకుంటున్నాం. ఈ పండుగ మొదట గోకుల్‌లో ఉద్భవించి నెమ్మదిగా మధుర ప్రాంతాన్ని, తరువాత మొత్తం ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని ముంచెత్తిందని మనం చెప్పగలం. మరియు ఇప్పుడు 1000 సంవత్సరాల తరువాత కూడా, దేశం మొత్తం కృష్ణుడి జననాన్ని జరుపుకుంటుంది. గోకుల్‌లోని ప్రతి ఇంటి నుండి అతను వెన్న దొంగిలించేవాడు. దహి హండి అనేది శ్రీకృష్ణుడి వెన్న దొంగతన కార్యకలాపాన్ని వివరించే ఒక కార్యక్రమం. ఒక మట్టి కుండ లేదా హండిని వెన్న, స్పష్టమైన వెన్న లేదా నెయ్యి, డ్రై ఫ్రూట్స్‌తో నింపి, తాళ్ల సహాయంతో పాలను గణనీయమైన ఎత్తులో వేలాడదీస్తారు. స్థానిక యువకులందరూ ఒక మానవ పిరమిడ్‌ను తయారు చేయడానికి గుమిగూడి, ఒకరిపై ఒకరు ఎక్కి హండిని చేరుకుని దానిని విచ్ఛిన్నం చేస్తారు. ఇది జట్టు పని సూత్రాలను నేర్పే కార్యకలాపం. ఈ విధంగా భారతదేశంలోని యావత్తు భారతదేశంలోని హిందువులు ఉత్తర ప్రాంతం దక్షిణ ప్రాంతం అందరూ భక్తి భావంతో ఆరాధనతో కొలుస్తుంటారు. గుజరాతీలు సంప్రదాయం ప్రత్యేకంగా ఉంటుంది

- శృంగేరి శారద
విశ్రాంత అధికారి ,విద్యావేత్త

## గుజరాతీల సంప్రదాయం

గుజరాత్ రాష్ట్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని శ్రీజగదాష్టమి అని పిలుస్తారు. గుజరాతీల సంప్రదాయం ప్రకారం కృష్ణాష్టమి పండగకు నాలుగురోజుల ముందునుంచే పూజలు ప్రారంభమవుతాయని, పండగకు నాలుగురోజుల ముందు వచ్చే చవితినాడు ఆవు, లేగదూడలను ఇంటికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేస్తారు. బాజ్రీ పిండితో రొట్టెలను తయారు చేసి వాటికి ఆహారంగా అందిస్తారు. కృష్ణుడు గోవులను సంరక్షించేవారు అయినందున గుజరాతీలు గోవులను ప్రత్యేకంగా పూజిస్తారు. అన్నం తినకుండా రెండ్రోజుల ముందుగానే మిఠాయిలు, ఫలహారాలు, కార, చుడువా, గారెలు వంటివి తయారు చేసుకుంటారు. ప్రత్యేకంగా మినపప్పు పిండితో తయారుచేసిన 'అడిది' పేరుగల మిఠాయిలు తయారుచేస్తారు. ఒకరోజు ముందు నుంచే ఉపవాసదీక్షలు పాటిస్తారు. ఆనందంగా శ్రీకృష్ణాష్టమి పండుగ జరుపుకుందాం . అందరికి శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు . నమో కృష్ణ నమో. సర్వే జనః సుఖినోభవంతు.

శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అని పిలుస్తారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది.. నిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా... దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి. ఈ శ్రీకృష్ణుడు ఒక అద్భుత బాలుడు అతని నైపుణ్యాలను చిన్నప్పటి నుండే గమనించేవారు. కృష్ణుడు అనే ఈ చిన్న బాలుడు తమను అన్ని అల్లకల్లోల పరిస్థితుల నుండి రక్షించే సామాన్యులలో ఒకడని ప్రజలు నమ్మడం ప్రారంభించారు. నెమ్మదిగా, నందగావ్ ప్రజలు కృష్ణుడి జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## ఆదర్శంగా మొండిగౌరెల్లి గ్రామ యువకులు



**రంగారెడ్డి జిల్లా మహా:** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ కనీస వసతులు కల్పించాలని గ్రామ యువకులు అన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ యువత ఆదర్శంగా నిలిచారు. యాచారం మండలం, మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాస ముత్యాల్ రెడ్డి, మొండిగౌరెల్లి గ్రామంలోని ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలనే సంకల్పంతో మానవత్వ దృక్పథంతో శుక్రవారం పంద్రాగస్టు సందర్భంగా పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందించడం జరిగింది. అలాగే పాఠశాల గేటును నక్క శ్రీనివాస్ యాదవ్ చేయించడం జరిగింది. పాఠశాలలో సీసీ కెమెరాలు బోరింగ్ యాదయ్య అందించడం జరిగింది. పాఠశాల అభివృద్ధి కోసం ఎలిమినేటి తిరుమల్ రెడ్డి, కట్టెల రాజు, కట్టెల రవి, కొంగరి విజయ్, కట్టెల రాజశేఖర్, కట్టెల శ్రీనివాస్, చెట్లపల్లి రాజు, గడ్డమీది రాకేష్, పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాంద్ సుల్తానా, కళమ్మ, శ్రీలత, మంజుల, గ్రామ యువత పాల్గొన్నారు.

# మొయినాబాదులో భారీగా విదేశీ మద్యం పట్టివేత

## పుట్టినరోజు వేడుకల్లో విదేశీ యువతులు

### ఎస్ఓటి స్థానిక పోలీసుల సంయుక్త దాడి

### వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు

**రంగారెడ్డి జిల్లా మహా:** బాకారం గ్రామంలో ఎస్వీ రిసార్ట్లో యువతులను, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం, బకారం గ్రామ రెవెన్యూ పరిధిలోని ఎస్వీ నేచర్ రిసార్ట్ హౌస్‌లో జరిగిన పుట్టినరోజు వేడుకలో ఎస్ఓటీ, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. ఈ వేడుకలో నైజీరియా, ఉగాండా దేశాలకు చెందిన 50 మందికి పైగా విదేశీ యువతులు పాల్గొన్నారు. పార్టీలో గంజాయి, డ్రగ్స్, విదేశీ మద్యం వాడుతున్నారనే, విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. పార్టీకి పర్మిషన్ ఉందా? మద్యం ఎక్కడి నుంచి తెచ్చారు? డ్రగ్స్ వినియోగించారా? అనే అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. వారి నుంచి మారిన ద్రవ్యాలు, మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.



# బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన నియోజకవర్గ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్ మహా ;** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగాశంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ బారాస నియోజకవర్గ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దేశ ప్రజలకు 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బుర్కుంటా సతీష్, మండల అధ్యక్షులు మోహన్ రావు, కొనమొల్ల శ్రీనివాస్, మాడపాటి పరమేశ్వరి, దీపా మల్లేష్, రాజేందర్, వెంకట్ రెడ్డి, రమేష్, పరంధాములు, శ్రీశైలం, చరణ్, మహేష్ యాదవ్, శేఖర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తాసిల్దార్ కార్యాలయంలో తలకిందులుగా జాతీయ జెండా..!

## వచ్చామా... వెళ్ళామా... అన్న చందంగా సార్ వ్యవహారం

### స్వసంత్రం సిద్ధించి 79 కావస్తున్న అధికారుల తీరు మారదా

**మంచిర్యాల, మహా :** భీమారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సదానందం శుక్రవారం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అయితే ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే మన తాసిల్దార్ సారు త్రివర్ణ జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేసి తన దేశభక్తిని చాటుకున్నారు. ఈ వీడియో విజువల్స్ వివిధ వాట్సాప్ గ్రూప్ లలో చెక్కర్లు కొట్టింది. దీనితో ఈ ఘటనపై పలువురు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. కొంతమంది జాతీయ జెండాకు అవమానం అంటుండగా... అబ్బే ఇదేంటండి మళ్లీ జెండాను కిందికి దించి సవరించారు కదా.. అంటూ కొందరు సవరణలు చేస్తున్నారు. జిల్లాలో కొంతమంది ప్రభుత్వ అధికారుల వ్యవహారం వచ్చామా... వెళ్ళామా... అన్న చందంగా తయారైందని చెప్పవచ్చు. భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు కావస్తున్న అధికారుల తీరు మారదా అంటూ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. భీమారం మండల కేంద్రంలో మెజిస్ట్రేట్ ర్యాంకు ఉద్యోగం నిర్వహిస్తున్న తాసిల్దార్ పై మంచిర్యాల జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



# రక్తదానం చేసి ప్రాణాదాతలుగా నిలవాలి



## డీఎఫ్ఓ నీరజ్ కుమార్

**సిర్పూర్ మహా :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని, ప్రతి ఒక్కరూ ప్రాణాదాతలుగా నిలవాలని కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రెవాల్ పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో డీఎఫ్ఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో అటవీ సిబ్బంది, పట్టణానికి చెందిన యువత, మహిళలు సహా 60 మంది రక్తదానం చేశారు.డీఎఫ్ఓ మాట్లాడుతూ, దేశంలో ప్రతి ఏడాది జరిగే రోడ్డు ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో సకాలంలో రక్తం అందక వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రక్తదానం విషయంలో ఉన్న అపోహలను త్రోసిపుచ్చి, ప్రతి యువతియువకుడు సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని, క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని సూచించారు.

# ఘనంగా స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు



**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు,కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలంతో పాటు పలు గ్రామాలలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, విద్యార్థులు, యువజన సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు,విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివని పలువురుకొనియాడారు.అంతకుముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

# గడ్డెన్న వాగు ప్రాజెక్టు 2 గేట్ల ఎత్తివేత

## నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

**భైంసా మహా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణ శివారులోని గడ్డెన్న వాగు ప్రాజెక్టును స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సందర్శించారు. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతున్న సందర్భంగా స్విచ్ నొక్కి రెండు గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలారు. ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో 15 వేల క్యూసెక్కుల నీరు రాగా, 5 వేల క్యూసెక్కుల నీటిని రెండు గేట్ల ద్వారా సుద్ద వాగులోకి వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో గేట్లను ఎత్తి నీటిని వదలడం జరుగుతుందని కావున వాగు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందిగా సూచించారు.



చేపల వేటకు వెళ్లే వారు, పశువుల కాపరులు నది పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని అన్నారు. కాగా ఈ వర్షాకాలంలో ప్రాజెక్టు గేట్లను ఎత్తడం ఇదే మొదటిసారని తెలిపారు.

# స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

## సింగరేణి తల్లీ పురోభివృద్ధికి కార్మికులు కృషి చేయాలి

**మందమర్రి, మహా :** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మందమర్రి ఏరియాలో 11 మంది ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలను నిర్వహించినట్లు స్థానిక జీఎం జి దేవేందర్ వెల్లడించారు. శుక్రవారం భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలు జీఎం కార్యాలయం, సింగరేణి పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ భారతీయులుగా మనం ఎంతో గర్వ పడే విధంగా నేడు భారతదేశం ప్రపంచ దేశాలలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కూడా ఇంత వరకు అనేక ఒడిదుడుకులు అధిగమించి ఇప్పుడు స్థిరత్వంతో ముందుకు అడుగు వేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గత 11సంవత్సరాల కాలంలో దేశంలోని ఇతర బొగ్గు కంపెనీల కన్నా మిన్నగా బొగ్గు ఉత్పత్తి వృద్ధిని సాధిస్తూ మహారత్న కంపెనీలకు దీటు గా నిలుస్తుందని వెల్లడించారు. మందమర్రి ఏరియా విషయానికి వస్తే గత ఆర్థిక సంవత్సరం లో ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు మందమర్రి ఏరియా ఉత్పత్తి లక్ష్యం 34.60 లక్షల టన్నులు కాగా 27.11 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 78 శాతం ఉత్పత్తిని సాధించినట్లు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సర ఆరంభంలో బొగ్గు మార్కెట్ మనకు అనుకూలముగా లేకపోయినప్పటికి అంతర్జాతీయ మార్కెట్ లో బొగ్గు ధర పెరగడం మనకు శుభ సూచకమని చెప్పారు. దీనితో బొగ్గుకు డిమాండ్ పెరగడం వల్ల మార్కెట్ లోని వినియోగదారుల దృష్టి సింగరేణి పై పడిందని అన్నారు. అనంతరం ఏరియాలోని 11 మంది ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మందమర్రి ఏరియాని లాభాల బాటలో నడపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర పోరాటంలో అసులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్ సివిల్ ఎస్సీ రాము, సీనియర్ పి.ఓ శంకర్ జి.ఎం కార్యాలయం ఉద్యోగులు, పాల్గొన్నారు.

# మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**మందమర్రి, మహా, ఆగస్టు 15 :** మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దెల సంజీవ్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని దాదాపు 200 సంవత్సరాల పైగా ఆంగ్లేయులు నిరంకుశ పాలన సాగించారని అన్నారు. ఈ పాలనలో భారత ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు. ప్రజలపై పన్నులు, తిరుగుబాటు దారులకు ఉరిశిక్ష, స్త్రీల మానప్రాణాలకు రక్షణ లేదని చెప్పుకొచ్చారు. ఈ తరుణంలో భారతదేశ విముక్తి కొరకు వేలాది మంది భారత వీరులు ప్రాణ త్యాగాలు చేశారని వెల్లడించారు. ఈ పోరాటంలో రక్తాన్ని చిందించిన వీరులకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ప్రస్తుత భారతదేశం 2020 విజన్ లో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. రానున్న అతి కొద్ది కాలంలో భారతదేశం




ప్రపంచ దేశాలకు దీటుగా ఆర్థిక వృద్ధి ప్రగతిని సాధిస్తుందని స్పష్టం చేశారు. స్వతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ చలువవల్లనే 1947 లో స్వతంత్రం సిద్ధించిందని చెప్పారు. అంతకుముందు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే అమరులు అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ లకు జేజేలు పలికారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**రాజేంద్రనగర్, మహా ;** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా, బిజెపి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి, చేవెళ్ల ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని, కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్రం కోసం తమ ప్రాణాలర్పించిన, మహానుభావులను స్మరించుకుంటూ, ఎందరో మహానుభావాల త్యాగ ఫలితం, నేడు స్వాతంత్ర దినోత్సవం అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ అధ్యక్షులు అడిగే జనార్దన్, నవారు మురళీధర్ రెడ్డి, రావుల భాస్కర్, జోగి రవి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ నాయక్, రఘునాథ్, మజర్, రమణ గుప్తా, శంకర్ రెడ్డి, లక్ష్మి, రమేష్ ప్రభుదాస్ మల్లికార్జున్, రవి, సచిన్, అమర్, కురుమూర్తి అంజమ్మ, నందిని, అవినాష్, రాజ్ కుమార్, మల్లికార్జున్, సుమంత్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన 200 మంది నాయకులు



**రాజేంద్రనగర్, మహా ;** మైలార్దోపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో 200 మంది బిఆర్ఎస్ పార్టీని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నాయకులు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. సోమ శ్రీనివాస్ పార్టీలో చేరడంతో బాబుల్ రెడ్డి నగర్ లో పార్టీ మరింత బలోపేతం అయ్యింది. కాంగ్రెస్ తోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శ్రీనివాస్ గుప్తా తెలుపారు. బిఆర్ఎస్ పార్టీ మైలార్ దేవపల్లి డివిజన్ అధ్య క్షులు ఒంటెద్దు పోకడలు నచ్చక వారి నాయకత్వంలో పని చేయడానికి ఇష్టం లేక బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ధనంజయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము గౌడ్, ప్రేమ్ గౌడ్, జయప్రకాష్ ,సరికొండ వెంకటేష్, ఓం ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, అర్థం లక్ష్మయ్య గుప్తా, కె సురేష్, లక్మారెడ్డి, బాస శ్రీనివాస్, వూరే శ్రీనివాస్ గుప్తా, ప్రభాకర్ గుప్తా, శేఖర్ గుప్తా పాల్గొన్నారు.

# రేవ్ పార్టీ భగ్నం

## 7 గురు యువకులు అరెస్ట్.. హుక్క పరికరాలు స్వాధీనం

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి గూడ ఎం ఆర్ జి, ఫామ్ హౌస్ లో, రేవ్ పార్టీని గురువారం అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఫామ్ హౌస్ లో హుక్క తాగుతూ చిందులు వేస్తూన్నారని ఫిర్యాదుతో రావడంతో, నగరానికి సంబంధించిన 1) దస్తగిరి,2) అసద్, 3) అర్బాజ్ షరీఫ్,4) సయ్యద్ అర్బజ్,5) ఎండి అమీర్,6) ఎండి రియాన్, 7) ఎండి ఫరాజ్, ఏడుగురిని అదుపులోకి అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి హుక్క పరికరాలు, 1 స్కూటీ, 5 మొబైల్ ఫోన్లు, శంషాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ప్రజా భవన్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను, వారు చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత, నాటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో, సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సిఐ మహేందర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మహా :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని తన క్యాంపు కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకున్నారు.






# మరోసారి ప్లాట్‌ఫామ్ ఫీజు పెంచిన స్విగ్గీ: ఈసారి ఎంతంటే?

పండుగ సీజన్‌లో ఆర్డర్ల సంఖ్య పెరగడంతో.. ప్రముఖ ఫుడ్ డెలివరీ మేజర్ 'స్విగ్గీ' ప్రతి ఫుడ్ డెలివరీ ఆర్డర్‌పై వసూలు చేసే ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.14కి పెంచింది. ప్రతి ఆర్డర్‌ను మరింత లాభదాయకంగా మార్చడంతో పాటు.. దాని లాభాలను పెంచుకోవడం కోసం కంపెనీ గతంలో వసూలు చేస్తున్న రూ.12 ఫీజును రూ. 14లకు పెంచింది. అంటే తాజాగా రెండు రూపాయలు పెంచిందన్నమాట. యూనిట్ ఎకనామిక్స్‌ను మెరుగుపరచుకోవడానికి స్విగ్గీ.. ఏప్రిల్ 2023లో ప్లాట్‌ఫామ్ ఫీజును వసూలు చేయడం ప్రారంభించింది. అప్పటి నుంచి.. అదనపు ఖర్చులు ఉన్నప్పటికీ ఆర్డర్ వాల్యూమ్‌లపై ఎటువంటి ప్రభావం చూపకపోవడంతో కంపెనీ ప్లాట్‌ఫామ్ ఫీజును క్రమంగా పెంచింది. ప్రతి ఆర్డర్‌పై రూ.2 పెరుగుదల వినియోగదారులపై పెద్దగా భారం చూపకపోయినా.. స్విగ్గీ వంటి కంపెనీల ఆర్థికస్థితి మెరుగుపడటంతో దోహదపడుతుంది.




## ఆస్ట్రేలియా కంపెనీని కొనేస్తున్న యాక్సెంచర్

ప్రముఖ అంతర్జాతీయ ఐటీ సేవల సంస్థ యాక్సెంచర్ ఆస్ట్రేలియన్ సైబర్ సెక్యూరిటీ సంస్థ సైబర్ సీఎక్స్ ను కొనుగోలు చేస్తోంది. ఈ రంగంలో ఇది అత్యంత భారీ ఒప్పందంగా తెలుస్తోంది. ఆస్ట్రేలియన్ ఫైనాన్షియల్ రివ్యూ పత్రిక ప్రకారం.. ఈ డీల్ విలువ 1 బిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్లు (సుమారు 5,400 కోట్లు). రాయిటర్స్ కథనం ప్రకారం.. ప్రైవేట్ ఈక్విటీ సంస్థ బీజీహెచ్ క్యాపిటల్ సైబర్ సీఎక్స్ ను విక్రయిస్తోంది. అయితే ఈ ఒప్పందంలోని ఆర్థిక నిబంధనలు మాత్రం వెల్లడి కాలేదు. ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, హెల్త్ కేర్ నుంచి ఫైనాన్స్ వరకు కంపెనీలు కార్యకలాపాలకు అంతరాయం కలిగించే, సున్నితమైన డేటాతో రాజీపడే అధునాతన బెదిరింపులతో సతమతమవుతున్న నేపథ్యంలో ఈ డీల్‌కు ప్రాధాన్యం ఏర్పడింది. బీజీహెచ్ క్యాపిటల్ మద్దతుతో 12 చిన్న సైబర్ సెక్యూరిటీ సంస్థల విలీనం ద్వారా మెల్బోర్న్‌కు చెందిన సైబర్ సీఎక్స్ 2019లో ఏర్పడింది. ఈ సంస్థ ప్రస్తుతం 1,400 మందికి ఉపాధి కల్పిస్తోంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ అంతటా భద్రతా కార్యకలాపాల కేంద్రాలను నిర్వహిస్తుంది. లండన్, న్యూయార్క్ లలో కార్యాలయాలు ఉన్నాయి. యాక్సెంచర్ 2015 నుండి ఇలాంటి 20 భద్రతా కొనుగోళ్లను పూర్తి చేసింది. వీటిలో బ్రెజిల్ సైబర్ డిఫెన్స్ సంస్థ మార్ఫస్, ఎంఎన్ఈఎమ్ఓ మెక్సికో, స్పెయిన్‌కు చెందిన ఇన్నోటెక్ సెక్యూరిటీ వంటివి ఇటీవల కొనుగోలు చేసిన సంస్థలు.



## అమెజాన్ ఫౌండర్ తల్లి కన్నుమూత

### జెఫ్ బెజోస్ భావోద్వేగ పోస్ట్

ప్రపంచ కుబేరులలో ఒకరు 'జెఫ్ బెజోస్' తల్లి 'జాక్లిన్ గిస్ బెజోస్' ఆగస్టు 14, 2025న మరణించారు. ఈ విషయాన్ని అమెజాన్ ఫౌండర్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వెల్లడించారు. జాక్లిన్ గిస్ బెజోస్ 78ఏళ్ల వయసులో లెవీ బాడీ డిమెన్షియాతో కన్నుమూశారు. ''లెవీ బాడీ డిమెన్షియా అనే మెదడు సంబంధిత వ్యాధితో సుదీర్ఘ పోరాటం తర్వాత, ఆమె ఈరోజు మరణించింది, ఆమెను ప్రేమించేవారు మనలో చాలామంది ఉన్నారు. నేను ఆమెను ఎప్పటికీ నా గుండెల్లో ఉంచుకుంటాను. ఐ లవ్ యూ అమ్మ'' అంటూ జెఫ్ బెజోస్ భావోద్వేగ పోస్ట్ చేశారు. బెజోస్ భార్య లారెన్ సాంచెజ్ బెజోస్ ఆ పోస్ట్ కింద.. "మేము ఆమెను చాలా మిస్ అవుతాము, లవ్ యూ" అంటూ హార్ట్ బ్రేక్ ఎమోజి యాడ్ చేశారు.డిసెంబర్ 29, 1946న వాషింగ్టన్, డీసీలో జన్మించిన జాక్లిన్.. న్యూ మెక్సికోలోని బెర్నాలి, అల్బుకెర్కీలలో పెరిగారు. చదువుకునే వయసులోనే 'టెడ్ జోర్గెన్సెన్'తో బిడ్డకు జన్మనిచ్చింది. రాత్రి పాఠశాలలో చదువుతూ.. పగటిపూట పని చేస్తూ జెఫ్‌ను పెంచింది. అయితే వీరు విడిపోయారు. 1968లో, ఆమె క్యూబా వలసదారు మిగ్యుల్ "మైక్" బెజోస్‌ను వివాహం చేసుకుంది, అతను జెఫ్‌ను దత్తత తీసుకున్నాడు. ఆ తరువాత జాక్లిన్ & మైక్ జంటకు మార్క్ & క్రిస్టినా అనే పిల్లలు జన్మించారు. ఆ తరువాత అమెజాన్ స్థాపించారు.

# ఎస్‌బీఐ ప్రత్యేక లోన్..

### తాకట్టు లేకుండా రూ.4 లక్షలు

ప్రభుత్వ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత సైన్యంలోని అగ్నివర్ల కోసం ప్రత్యేక వ్యక్తిగత రుణ పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద ఎస్‌బీఐలో శాలరీ అకౌంట్ ఉన్న అగ్నివీర్‌లు ఎటువంటి పూచీకత్తు లేదా ప్రాసెసింగ్ ఫీజు లేకుండా రూ .4 లక్షల వరకు రుణాలు పొందవచ్చని బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రుణాన్ని తిరిగి చెల్లించే కాల పరిమితి అగ్నిపథ్ పథకం కాలపరిమితి అంటే సైనికులు సర్వీసులో ఉండే కాలానికి అనుగుణంగా ఉంటుంది. దేశం కోసం సైన్యంలో సేవలు అందించి తిరిగి సాధారణ పౌర జీవితంలో వచ్చే సైనికులకు ఆర్థికంగా సహకారం అందించే లక్ష్యంతో ఎస్‌బీఐ ఈ ప్రత్యేక లోన్ స్కీమ్‌ను ప్రకటించింది. అలాగే 2025 సెప్టెంబర్ 30 వరకు రక్షణ సిబ్బంది తీసుకునే రుణాలకు 10.50 శాతం ఫ్లాట్ వడ్డీ రేటును ఎస్‌బీఐ అందిస్తోంది. 'మన స్వాతంత్ర్యాన్ని కాపాడుతున్న వాళ్లకు తమ భవిష్యత్తును నిర్మించుకునేందుకు మా అచంచలమైన మద్దతు అవసరమని మేము




నమ్ముతున్నాం. ఈ జీరో ప్రాసెసింగ్ ఫీజు కేవలం ఆరంభం మాత్రమే. రాబోయే సంవత్సరాల్లో భారతదేశ సాహస వీరులకు సాధికారత కల్పించే పరిష్కారాలను సృష్టించడం కొనసాగిస్తాం' అని ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి పేర్కొన్నారు. ఇదే కాకుండా తమ బ్యాంక్‌లో శాలరీ అకౌంట్లు ఉన్న భారత సాయుధ దళాల సిబ్బందికి అనేక ప్రయోజనాలను ఎస్‌బీఐ కల్పిస్తోంది. జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఉచిత అంతర్జాతీయ గోల్డ్ డెబిట్ కార్డులు, దేశవ్యాప్తంగా ఎస్బీఐ ఏటీఎంలలో అపరిమిత ఉచిత ఏటీఎం లావాదేవీలు, డెబిట్ కార్డులపై వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీల మాఫీ వంటి అనేక ప్రయోజనాలను ఈ ప్యాకేజీ అందిస్తున్నట్లు బ్యాంక్ తెలిపింది. వీటితోపాటు రూ.50 లక్షల కాంప్లిమెంటరీ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, రూ.కోటి ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, రూ.50 లక్షల వరకు శాశ్వత అంగవైకల్యానికి కవరేజీ లభిస్తుంది.

## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# కిష్తవాడ్ క్లౌడ్ బరస్ట్.. 65కి చేరిన మరణాలు

జమ్ము కశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో మృతుల సంఖ్య 65కి చేరుకుంది. ఆచూకీ గల్లంతైన వందలాది మంది కోసం శుక్రవారం చోసితీ గ్రామంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. మరోవైపు.. అక్కడి పరిస్థితులు మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం చెప్పకనే చెబుతున్నాయి. చోసితీలో ప్రస్తుతం హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందితోపాటు స్థానిక పోలీసులు, సైనికులు, స్వచ్ఛంద సేవకులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. బురద, రాళ్ల కింద చిక్కుకున్న మృతదేహాలను బయటకు తీస్తున్నారు. క్షతగాత్రులను గుర్తించి ఆస్పత్రికి తరలిస్తున్నారు. నిన్నటి నుంచి ఇప్పటిదాకా 200 మందిని సహాయక బృందాలు రక్షించాయి. వీళ్లలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది.చోసితీలో బురదను తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఎటుచూసినా రక్తపు మరకలే కనిపిస్తున్నాయి. రాళ్ల తాకిడికి మృతదేహాలు ఛిద్రమై.. శరీరం లోపలి అవయవాలు బయటకు వచ్చి.. గుర్తుపట్టలేని విధంగా మారిపోయాయి. మరోపక్క.. గల్లంతైన తమవారి కోసం గ్రామస్తులు, భక్తులు వెతుకున్నారు. వారి రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జమ్ము కశ్మీర్‌లోని కిష్తవాడ్ జిల్లాలో గురువారం ఆకస్మిక వర్షాలు బీభత్సం సృష్టించాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా చోసితీ గ్రామాన్ని భారీ వరద



ముంచెత్తింది. వరద ధాటికి చాలా ఇళ్లు నేలమట్టమయ్యాయి. వరద దూసుకొచ్చిన సమయంలో గ్రామంలో 1,200 మంది ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనలో దాదాపు 220 మంది గల్లంతయ్యారని చెబుతున్నా.. భారీ సంఖ్యలో భక్తులు ఉండడంతో ఆ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండొచ్చని తెలుస్తోంది. కిష్తవాడ్ జిల్లా కేంద్రానికి 90 కిలోమీటర్ల దూరంలో మారుమూల ప్రాంతంలో కొండల మధ్య ఉంటుంది చోసితీ గ్రామం. ఇక్కడి నుంచి 8.5 కిలోమీటర్ల దూరంలో సుప్రసిద్ధ మచైల్ మాత ఆలయం ఉంటుంది. యాత్ర కోసం వచ్చే భక్తులు చోసితీని బేస్‌క్యాంప్‌గా ఉపయోగిస్తుంటారు. ఇక్కడిదాకా వాహనాల్లో వచ్చి.. అటుపై కాలినడకన ఆలయానికి వెళ్తారు. ఈ ఏడాది జులై 25న మచైల్ మాత యాత్ర ప్రారంభమైంది. అలాంటి గ్రామంపై గురువారం క్లౌడ్‌బరస్ట్ వల్ల.. సరిగ్గా గంటపాటు భారీ వర్షం కురిసి ఒక్కసారిగా వరద ముంచెత్తింది. ఈ వరదలతో చోసితీకి భారీగా చేరుకున్న భక్తులు వణికిపోయారు. పలు ఇళ్లు, దుకాణాలు, సెక్యూరిటీ ఔట్‌పోస్టు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. వీధులన్నీ బురద, బండరాళ్లతో నిండిపోయాయి. కొన్ని ఇళ్లు పేకమేడల్లా కూలిపోయాయి. వాహనాలు కొట్టుకుపోయాయి.



## పాక్‌లో కొత్తగా ఆర్మీ రాకెట్ ఫోర్స్

**ఇస్లామాబాద్:** ఆపరేషన్ సిందూర్ వేళ భారత క్షిపణుల ధాటికి పూర్తిగా చేతులెత్తేసిన పాకిస్తాన్‌కు నెమ్మదిగా తత్వం బోధపడింది. దేశ గగనతల రక్షణ వ్యవస్థను మరింత పటిష్టంచేసుకోవాలని ఎట్టకేలకు నిర్ణయించుకుంది. అందులోభాగంగా నూతనంగా ఆర్మీ రాకెట్ ఫోర్స్ కమాండ్ పేరిట నూతన విభాగాన్ని ఏర్పాటుచేసుకుంటోంది. పాక్ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బుధవారం అర్ధరాత్రి జరిగిన ఒక కార్యక్రమంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ విషయాన్ని వెల్లడించారు. సంప్రదాయక యుద్ధ సామర్థ్యాలను మెరుగుపర్చుకునే లక్ష్యంతో ఈ ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్న ట్లు పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, త్రివిధ దళాధిపతుల సమక్షంలో షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. భూతలం నుంచి ప్రయోగించే అణు, అణ్వస్త్రయేతర బాలిస్టిక్, హైపర్‌సోనిక్, క్రూయిజ్ క్షిపణులతో ఈ కొత్త ఆర్మీ రాకెట్ ఫోర్స్ కమాండ్‌ను తీర్చిది ద్దనున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తన క్షిపణుల సత్తాను పాక్‌కు రుచి చూపించాక ఎట్టకేలకు పాక్ ప్రభుత్వం మేల్కొంది. 2025- 2026 ఆర్థిక సంవత్సరంలో రక్షణరంగ బడ్జెట్‌ను 20 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

### చర్చలు విఫలమైతే మరిన్ని టారిఫ్‌లు

### భారత్‌కు అమెరికా హెచ్చరిక



**వాషింగ్టన్:** డొనాల్డ్ ట్రంప్, పుతిన్ మధ్య అలస్కాలో శుక్రవారం జరిగే చర్చలు విఫలమైతే భారత్‌పై అదనపు టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని అమెరికా ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెసెంట్ తేల్చిచెప్పారు. ట్రంప్, పుతిన్ చర్చల ద్వారా ఫలితంపైనే టారిఫ్‌లపై తుది నిర్ణయం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఒకవేళ సానుకూల ఫలితాలు రాకపోతే భారత్‌పై సుంకాల మోత తప్పదని వెల్లడించారు. రష్యా నుంచి ముడి చమురు కొంటున్నందుకు ఇండియాపై సెకండరీ టారిఫ్‌లు విధిస్తామన్నారు. అప్పటికీ రష్యా దారికి రాకపోతే సెకెంటరీ టారిఫ్‌లు మరింత పెరుగు తాయని స్పష్టంచేశారు. భారత్ గనుక ముడి చమురు కొనడం ఆపేస్తే రష్యాపై ఒత్తిడి పెరుగు తుందని అమెరికా అంచనా వేస్తోంది. భారత్ ఉత్పత్తులపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే.



## సరిహద్దు వాణిజ్యంపై భారత్–చైనా చర్చలు

**న్యూఢిల్లీ:** సరిహద్దు ప్రాంతాల గుండా వాణిజ్యంపై భారత్-చైనా మధ్య త్వరలో చర్చలు ప్రారంభం కానున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్తరాఖండ్‌లోని లిపూలేఖ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని షిప్‌కి లా పాస్, సిక్కింలోని నాథులా పాస్ గుండా గతంలో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరిగేది. ఐదేళ్ల క్రితం జరిగిన గల్వాన్ లోయ ఘర్షణ నేపథ్యంలో ఈ వాణిజ్యం పూర్తిగా ఆగిపోయింది. భారత్, చైనా మధ్య ఇటీవలి కాలంలో సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సరిహద్దు వాణిజ్యాన్ని పునఃప్రారంభించాలని రెండు దేశాలు నిర్ణయానికొచ్చాయి. దానిపై త్వరలో చర్చలు ప్రారంభించనున్నాయి. మరోవైపు సరిహద్దు వివాదంపై భారత్, చైనా మధ్య వచ్చేవారం ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో కీలక సమావేశం జరుగబోతోంది.

## భారతీయ గ్రీన్‌కార్డ్ దరఖాస్తుదారులకు స్వల్ప ఊరట

**వాషింగ్టన్:** ఉపాది ఆధారిత(ఈబీ) కేటగిరీలో తమ కుటుంబసభ్యులకు గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునే భారతీయ గ్రీన్‌కార్డ్‌దారులకు అమెరికా ప్రభుత్వం స్వల్ప ఊరట అందించింది. తమ జీవితభాగస్వామి, 21 ఏళ్ల వయసులోపు సంతానానికి సైతం గ్రీన్‌కార్డ్ రావాలని ఆశించే భారతీయ గ్రీన్‌కార్డుదారులు సమర్పించే దరఖాస్తులకు పరిశీలన గడువును పొడిగించారు. సాధారణంగా ఏప్రిల్ ఒకటో తేదీలోపు తేదీని కటాఫ్ తేదీగా పరిగణిస్తారు. కానీ ఈసారి జూన్ ఒకటోతేదీని కటాఫ్ తేదీగా పరిగణనలోకి తీసుకుంటామని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. గడువు పొడిగించిన నేపథ్యంలో కాస్త ఆలస్యమైనాసరే అర్హత గల భారతీయ గ్రీన్‌కార్డ్‌దారులు తమ కుటుంబసభ్యుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లభించింది. ఉపాధి ఆధారిత(ఈబీ) కేటగిరీ కింద వచ్చే భారతీయ దరఖాస్తులను ఈబీ-2, ఈబీ-3 దరఖాస్తులుగా వ్యవహరిస్తారు. జీవితభాగస్వామి, 21ఏళ్లలోపు పెళ్లికాని తమ సంతానం కోసం ఎఫ్2ఏ కేటగిరీ కింద భారతీయులు దరఖాస్తుచేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులకు గడువు తేదీ ఏప్రిల్ ఒకటో తేదీనే ముగుస్తున్నప్పటికీ భారతీయ గ్రీన్‌కార్డ్‌దారులకు మాత్రం జూన్




ఒకటో తేదీదాకా అనుమతిస్తున్నట్లు 'యూఎస్ వీసా బులెటిన్, సెప్టెంబర్-2025'పేర్కొంది. 2025 ఏడాదికిగాను కుటుంబ ఆధారిత గ్రీన్‌కార్డ్‌లను 2,26,000కు పరిమితం చేశారు. ఉపాధి ఆధారిత(ఈబీ) కేటగిరీలో గ్రీన్‌కార్డ్‌లకు సైతం 1,50,037గా పరిమితి విధించారు. ఇక వీసాల విషయానికొస్తే మొత్తం వీసాల్లో ప్రతిదేశం తమ కోటా కింద 7 శాతం వరకు అంటే దాదాపు 26,323 వరకు వీసాలు పొందొచ్చు. డిపెండెంట్ వీసా అనేది ప్రతీదేశానికి గరిష్టంగా 2 శాతమే ఇస్తారు. చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ తరహాలో భారత్‌కు సైతం దేశాలవారీ కోటా కిందే వీసాలు దక్కుతున్నాయి. మరోవైపు సెపెటంబర్ 30వ తేదీలోపు డైవర్సిటీ ఇమిగ్రేషన్ వీసా కోసం దరఖాస్తుచేసుకోవాలని వీసా బులెటిన్‌లో అమెరికా ప్రభుత్వం పేర్కొంది. లాటరీ విధానంలో ప్రతిఏటా 55,000 మందికి ఈ వీసాలను అందజేస్తారు. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనా, బ్రెజిల్, నైజీరియాసహా 20 దేశాలకు చెందిన వారికి మాత్రమే ఈ వీసా ఇస్తారు.

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | శనివారం, హైదరాబాద్ | 16-08-2025
ANN తెలుగు




### కూలీ కలెక్షన్స్ ప్రకటించిన మేకర్స్..

# తమిళ్‌లో ఇదే టాప్

రజనీకాంత్ హీరోగా నటించిన 'కూలీ' సినిమా భారీ కలెక్షన్స్ సాధించి రికార్డ్ క్రియేట్ చేసింది. సినిమా విడుదలైన మొదటిరోజు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తమిళ్ సినిమాగా కూలీ నిలిచిందంటూ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రీమియర్ షోలు లేకుండా ఆపై తమిళనాడులో టికెట్ ధరలు పెంచకుండానే బాక్సాఫీస్ వద్ద ఫస్ట్ డే రూ.151+ కోట్ల గ్రాస్ రాబట్టినట్లు నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారికంగా ప్రకటించింది. ది రికార్డ్ మేకర్, రికార్డ్ బ్రేకర్ అంటూ షోషల్‌మీడియాలో ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. ఇప్పటి వరకు మొదటిరోజు అత్యధిక కలెక్షన్స్ సాధించిన తమిళ చిత్రాలు వరుసుగా ఇలా ఉన్నాయి. మొదటి స్థానంలో 'కూలీ' సినిమా ఉండగా రెండో స్థానంలో విజయ్ నటించిన లియో (రూ. 148 కోట్లు ) ఉంది. ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్ (రూ. 110 కోట్లు), రోబో 2.O (రూ. 100 కోట్లు), కబాలి (రూ. 87.5) కోట్లు, జైలర్ (రూ. 87 కోట్లు), పొన్నియన్ సెల్వన్1 (78. 30 కోట్లు), సర్కార్ ( రూ. 75 కోట్లు), బీస్ట్ (రూ. 72.67 కోట్లు), విక్రమ్ (రూ. 66 కోట్లు) టాప్ టెన్ లిస్ట్‌లో ఉన్నాయి. ఈ కలెక్షన్స్ అన్ని కూడా గ్రాస్ రూపంలో చెప్పబడింది.



### బెల్లంకొండ, అనుపమ హర్రర్ సినిమా

# టీజర్ ఎలా ఉంది..?

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కొత్త సినిమా 'కిష్కింధపురి' టీజర్‌ను విడుదల చేశారు. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుంది. మిస్టరీ అండ్ హారర్ థ్రిల్లర్ మూవీగా 'కిష్కింధపురి' రానుంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు రిలీజైన టీజర్ కూడా అంతే స్థాయిలో అలరించేలా ఉంది.

అర్చన సమర్పణలో సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ సినిమా ఈ ఏడాది సెప్టెంబర్ 12న విడుదల కానుంది. అలాగే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా 'హైందవ' అనే మూవీ రూపొందుతోంది. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో మహేశ్ చందు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. నాలుగువందల ఏళ్ల క్రితం నాటి గుడి నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందట. ఈ రెండు సినిమాలు కూడా ఫారెస్ట్ ఎపిసోడ్స్ నేపథ్యంలోనే కొనసాగనున్నాయని తెలుస్తోంది.



# సంక్రాంతికి వస్తున్నాం

### తర్వాత హిట్ కాంబినేషన్‌లో సినిమా

ఈ ఏడాదిలో 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత వెంకటేష్ కొత్త సినిమాను ప్రారంభించారు. నేడు దర్శకుడు త్రివిక్రమ్‌తో వెంకీ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా కొబ్బరికాయ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. మరికొద్దిరోజుల్లోనే రెగ్యూలర్ షూటింగ్ కూడా మొదలు కానుంది. వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఇప్పటికే రెండు సినిమాలు వచ్చాయి. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరిలకు త్రివిక్రమ్ రైటర్‌గా పనిచేసిన విషయం తెలిసిందే. అయితే, ఈసారి త్రివిక్రమ్ దర్శకత్వంలోనే వెంకీ నటిస్తున్నారు. ఇందులో హీరోయిన్స్‌గా త్రిష, రుక్మిణీ వసంత్, నిధి అగర్వాల్, మీనాక్షి చౌదరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వారిలో ఇద్దరు నటించనున్నారు. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ పై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్న ఈ మూవీ వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల కానుంది. వెంకటేష్ చేతిలో చాలా సినిమాలు ఉన్నాయి. మీనాతో కలిసి ఓ సినిమా (దృశ్యం 3) చేయనున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత అనిల్ రావిపూడి దర్వకత్వంలోనే మరో సినిమా ఉంది. ఈ చిత్రాలతో పాటు మెగాస్టార్ చిరంజీవి మూవీలో అతిథి పాత్రలో కనిపించనున్నారు. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వంలోనే వెంకటేష్ చేయబోయే సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్ 'మళ్లీ సంక్రాంతికి వస్తున్నాం' కూడా ఉంది. ఇలా వరుస సినిమాలతో ఆయన ఫుల్ బిజీగా ఉన్నారు.

### ఇంత దూరం వస్తుందనుకోలేదు..

# క్షమించండి

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ఇటీవల ఎక్కువగా వినిపిస్తోంది. కోలీవుడ్ స్టార్ ధనుశ్‌తో డేటింగ్‌లో ఉన్నారంటూ కొద్ది రోజుల క్రితమే తెగ వైరలైంది. ఆ తర్వాత తాజాగా మరోసారి ఆమె పేరు గట్టిగానే వైరలవుతోంది. దీనికి కారణం బాలీవుడ్ భామ బిపాసాను ఉద్దేశించి కామెంట్స్ చేయడమే. అయితే గతంలో మృణాల్ మాట్లాడిన ఈ వీడియో నెట్టింట వైరల్ కావడంతో బిపాసా బసు సైతం పేరు ప్రస్తావించకుండానే కౌంటరిచ్చింది. తాజాగా ఈ వివాదంపై మృణాల్ ఠాకూర్ స్పందించింది. గత కొన్ని రోజులుగా ట్రోలింగ్‌కు గురైన మృణాల్ ఠాకూర్ క్షమాపణలు చెప్పింది. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. తాను 19 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు అలా తెలివితక్కువగా మాట్లాడానని తెలిపింది. నా మాటలు ఇలా బాధపెడతాయని నాకప్పుడు తెలియదని క్లారిటీ ఇచ్చింది. ఇలా జరిగినందుకు చింతిస్తున్నట్లు తన పోస్ట్‌లో రాసుకొచ్చింది.మృణాల్ ఠాకూర్ తన ఇన్‌స్టాలో రాస్తూ..'నా 19 ఏళ్ల నేను టీనేజర్‌గా ఉన్నప్పుడు తెలివితక్కువ మాటలు మాట్లాడాను. నేను సరదాగా అన్న మాటలు ఇలా బాధపెడతాయని నాకు ఎప్పుడూ అర్థం కాలేదు. ఇలా జరిగినందుకు చాలా చింతిస్తున్నా. ఇక్కడ నా ఉద్దేశ్యం ఎవరి శరీరాన్ని అవమానించడం కాదు. అది చాలా ఏళ్ల క్రితం సరదాగా మాట్లాడిన మాటలు ఇంత దూరం వస్తాయని అనుకోలేదు. కానీ ఆ విషయం ఇప్పుడు నాకు అర్థమైంది. నిజంగానే నా పదాలు చాలా భిన్నంగా అనిపించాయి. కాలక్రమేణా అందానికి నిర్వచనం నాకు అర్థమైంది. మనసుతో చూస్తే ప్రతిదానిలో సౌందర్యం కనిపిస్తుంది.'అని పోస్ట్ చేసింది. ఇది చూసిన నెటిజన్స్ మృణాల్ ఠాకూర్‌ను ప్రశంసిస్తున్నారు. తన తప్పును అంగీకరించడం చాలా గొప్ప విషయమని కొనియాడుతున్నారు. అయితే తన పోస్ట్‌లో బిపాసా పేరు ప్రస్తావించకపోవడంపై కొందరు అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.




### లగ్జరీ ఇంటిని కొన్న కృతిసనన్..

# ధర ఎన్ని కోట్లంటే?

ఆదిపురుష్ మూవీతో టాలీవుడ్‌లో అభిమానులను సంపాదించుకున్న బ్యూటీ కృతి సనన్. ప్రస్తుతం బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంది. అంతేకాకుండా కోలీవుడ్ స్టార్ ధనుశ్‌తో కలిసి తేరే ఇష్క్ మే చిత్రంలో కనిపించనుంది. ఈ చిత్రం నవంబర్ 28న రిలీజ్ కానుంది. ఆ తర్వాత బాలీవుడ్ మూవీ కాక్‌టెయిల్ 2లోనూ నటిస్తోంది. సినిమాలతో పాటు వ్యాపార రంగంలోనూ కృతి రాణిస్తోంది. 2023లో తన సొంత బ్యూటీ బ్రాండ్ హైఫన్ ప్రారంభించింది. స్కిన్ కేర్‌కు సంబంధించిన వ్యాపారంలో దూసుకెళ్తోంది. నటనతో పాటు 2022లోనే వ్యాయామ కార్యక్రమాలు, శిక్షణ, వెల్‌నెస్ కంటెంట్‌ను అందించే ఫిట్‌నెస్ బ్రాండ్ ది ట్రైబ్‌ను స్థాపించింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మ ఓ ఖరీదైన ఇంటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ముంబయిలోని బాంద్రా వెస్ట్‌లోని పాలి హిల్ ప్రాంతంలో డ్యూప్లెక్స్ పెంట్‌హౌస్‌ను కొనేసింది బాలీవుడ్ భామ. ఈ లగ్జరీ ఫ్లాట్ కోసం రూ.84.16 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. ఇప్పటికే కృతికి ముంబయి సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో ఉన్న ఫ్లాట్‌ను కొనుగోలు చేసింది. అంతకుముందే బాంద్రాలోనే దాదాపు రూ.35 కోట్ల విలువైన 4 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్‌ను తన సొంతం చేసుకుంది. ఈ ఖరీదైన బాంద్రా వెస్ట్ ప్రాంతంలో షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, ఆమిర్ ఖాన్, జావేద్ అక్తర్, రణబీర్ కపూర్, అలియా భట్, కరీనా కపూర్, సైఫ్ అలీ ఖాన్, రేఖ వంటి బాలీవుడ్ ప్రముఖులు నివాసముంటున్నారు. బాలీవుడ్ కపుల్ దీపికా పదుకొణె, రణవీర్ సింగ్ కూడా త్వరలో తమ కొత్త బాంద్రా వెస్ట్ అపార్ట్‌మెంట్‌లోకి మారనున్నారు.





# ఇదేం మీ ఇల్లు కాదు..

# ముందు బయటికి వెళ్లండి..

బాలీవుడ్ భామ ఆలియా భట్ ప్రస్తుతం సినిమాలకు కాస్తా గ్యాప్ ఇచ్చింది. ఈ ఏడాది అల్ఫా మూవీతో ప్రేక్షకులను పలకరించనుంది. గతేడాది వచ్చిన జిగ్రా అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. దీంతో ఈ సినిమాపై అభిమానుల్లో ఆలియా భట్ ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. ఈ మూవీని యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి శివ్ రావేల్ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే షూటింగ్‌లకు కాస్తా విరామం దొరకడంతో ఆలియా భట్ ఫిట్‌నెస్ కోసం కసరత్తులు చేస్తోంది. ముంబయిలోని తన నివాసం వద్ద పాడిల్ బాల్ ఆడుతూ కనిపించింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే అంతకుముందే పాడిల్ బాల్ ఆడేందుకు వచ్చిన ఆలియాను కారు దిగగానే ఫోటోగ్రాఫర్స్ చుట్టుముట్టారు. ఆమెను ఫోటోలు తీసేందుకు వెంటపడ్డారు. ఏకంగా ఆలియాతో పాటే బిల్డింగ్ లోపలికి వెళ్లేందుకు యత్నించారు. దీంతో ఆలియా భట్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. లోపలికి రావొద్దు.. దయచేసి బయటికి వెళ్లండి.. ఇది మీ భవనం కాదు అంటూ మండిపడింది. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. అయినా సెలబ్రిటీలను ఫోటోల కోసం ఇలా వెంటపడి వేధించడం సరికాదని కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వారికి పర్సనల్ లైఫ్ ఉంటుందని.. ఇలా ఇబ్బంది పెట్టపెట్టడం కరెక్ట్ కాదని అంటున్నారు. ఇలా చేసేవారికి కొంతైనా కామన్ సెన్స్ ఉండాలని.. సెలబ్రిటీలను బాధపెట్టడం సరికాదని ఓ అభిమాని కామెంట్ చేశాడు. కాగా.. యశ్‌రాజ్ ఫిల్మ్స్ తన స్పై యూనివర్స్‌లో భాగంగానే ఆల్ఫా చిత్రం రానుంది. ఈ ఏడాది డిసెంబర్ 25న ఈ చిత్రం విడుదల కానుంది. స్పై యూనివర్స్‌లో రాబోతున్న మొదటి మహిళా గూఢచారి చిత్రంగా ఆల్ఫా రికార్డ్ క్రియేట్ చేయనుంది. దీంతో పాటు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో రానున్న లవ్ అండ్ వార్ చిత్రంలో నటించనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com